Registered No. HSE/49. [Price : Rs.6-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 25] AMARAVATI, TUESDAY, NOVEMBER 14, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 14th November, 2017.

## L. A. BILL No. 25 of 2017

**A BILL TO CONSOLIDATE THE LAWS RELATING TO MONEY – LENDING IN THE STATE OF ANDHRA PRADESH AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Whereas, it is expedient to provide for the regulation and control of the business of money-lending in the State of Andhra Pradesh;

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India, as follows-

Short title, extent and commencement.

**1.** (1) This Act may be called the Andhra Pradesh Money Lenders Act, 2017.

(2) It extends to the whole of the State of Andhra Pradesh, except the Scheduled areas in the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date and in such areas as the State Government may, by notification, appoint and they may appoint different dates for different areas.

Definitions.

**2.** In this Act, unless the context otherwise requires,-

(1) "Appellate authority" means any officer or authority as may be notified by the Government to exercise the powers of an appellate authority under this Act:

(2) "Bank" means,-

(a) A Banking Company as defined in section 5 of the Banking Regulation Act, 1949; Act 10 of 1949.

(b) The State Bank of India constituted under the State Bank of India Act, 1955; Act 23 of 1955.

Act 38 of 1959. (c) A subsidiary Bank as defined in clause (k) of section 2 of the State Bank of India (Subsidiary Banks) Act, 1959;

Act 53 of 2003. (d) Industrial Development Bank of India Bank Ltd., established under the Industrial Development Bank (Transfer of undertaking and Repeal) Act, 2003;

Act 5 of 1970. (e) A corresponding new bank constituted under section 3 of the Banking Companies (Acquisition and Transfer of Undertakings) Act, 1970;

Act 21 of 1976. (f) A Regional Rural Bank established under the Regional Rural Banks Act, 1976;

Act 40 of 1980. (g) A corresponding new Bank constituted under section 3 of the Banking Companies (Acquisition and Transfer of Undertakings) Act, 1980;

Act 28 of 1981. (h) The Export Import Bank of India established under The Export Import Bank of India Act, 1981;

Act 61 of 1981. (i) The National Bank for Agriculture and Rural Development established under The National Bank for Agriculture and Rural Development Act, 1981;

Act 2 of 1934. (j) Non Banking Finance Companies (NBFC) registered under the provisions of Reserve Bank of India Act, 1934; and

Act 53 of 1987 (k) Housing Finance Companies (HFC) regulated under the National Housing Bank Act, 1987

(3) 'Borrower' means a person to whom a loan is advanced and includes a successor-in-interest or surety;

Andhra Pradesh Act No. 7 of 1964.Andhra Pradesh Act No. 30 of 1995.Act 39 of 2002.

(4) "Co-operative Society" means a society registered or deemed to have been registered under the Andhra Pradesh Co-operative Societies Act, 1964 or the Andhra Pradesh Mutually Aided Co-operative Societies Act, 1995 or the Multi-State Co-operative Societies Act, 2002.

(5) "Government" means the State Government of Andhra Pradesh;

(6) "Interest" includes any amount by whatsoever name called, in excess of the principal, paid or payable to a Money Lender in consideration of or otherwise in respect of a loan, but does not include any sum lawfully charged in accordance with the provisions of this Act by a Money Lender for or on account of costs, charges or expenses;

(7) "licence" means a money-lender's licence obtained under section 4;

(8) "Licensing authority" means an officer or authority notified by the Government under section 3;

(9) "loan" means an advance whether of money or in kind at interest, and includes any transaction which the Court finds in substance to amount to such an advance but does not include,—

Act 18 of 2013. (a) a deposit of money or other property in a Government, Post Office Savings Bank or in a bank, or in a company as defined in the Companies Act, 2013 or with a co-operative society;

Act 15 of 1992. (b) amount raised by way of share capital or by way of debenture, bond or any other instrument covered under the guidelines given and regulations made, by the Securities and Exchange Board of India (SEBI), established under the Securities and Exchange Board of India Act, 1992;

(c) an advance made to any loan floated by the Government of India or the Government of any State;

(d) an advance made by a bank or a co-operative society or an advance made from a Provident fund to which the Provident Funds Act, 1925 applies; Act 19 of 1925.

(e) an advance made by the Government or by any person authorised by the Government to make advances on their behalf, or by any local authority;

(f) an advance made by any authority specified by the Government by notification;

(g) an advance made by a trader bonafide carrying on any business, other than money-lending, if such loan is advanced in the regular course of such business;

(h) an advance made to its members by any Nidhi or permanent Fund registered under any Chit fund scheme or chit;

(10) "member of weaker sections" means any individual whose total income from all sources put together does not exceed such amount as may be specified by Government from time to time;

(11) "Money Lender" means a person whose main or subsidiary occupation is the business of advancing and realising loans and includes any person appointed by him to be in-charge of a branch office or branch offices or a liaison office or any other office by whatever name called, of his principal place of business but does not include,—

(a) a Bank or Co-operative Society;

(b) the Life Insurance Corporation of India established under section 3 of the Life Insurance Corporation Act, 1956; Act 31 of 1956.

(c) The Industrial Credit and Investment Corporation of India Limited incorporated under the Indian Companies Act, 1913. Act 7 of 1913.

(d) the Industrial Finance Corporation established under section 3 of the Industrial Finance Corporation Act, 1948: Act 15 of 1948.

(e) the State Financial Corporation established under section 3 of the State Financial Corporations Act, 1951. Act 63 of 1951.

(f) Any institution established by or under an Act of Parliament or the Legislature of a State, which grants any loan or advance in pursuance of the provisions of that Act, or

(g) any other institution in the public sector, whether incorporated or not, exempted by the Government by notification:

**Explanation I:** Where a person who carries on in the State of Andhra Pradesh the business of advancing and realising loans is resident outside the State, the agent of such person resident in the State shall be deemed to be the money-lender in respect of that business for the purposes of this Act.

(b) give to the debtor or his agent a receipt for every amount paid by him, duly signed, and, if necessary, stamped at the time of such payment;

(c) On a requisition in writing-made by the debtor, furnish to him or to any person mentioned by him, a statement of account signed by himself or his agent, showing the particulars referred to in clause (a) and also the amount which remains outstanding on account of the principal and of interest and may charge such sum as the Government may prescribe as fee therefor; and

(d) submit to the Licensing Authority concerned such returns relating to the loans advanced by him, in such form and at such times as may be prescribed.

(2) All records or entries made in the books, accounts and documents referred to in sub-section (1), shall be either in English or in such language of the locality as may be prescribed and all such books, accounts and documents shall be open to inspection by the Licencing Authority.

Act I of 1872.

(3) Not withstanding anything contained in The Indian Evidence Act, 1872, a copy of the account-referred to in clause (a) of sub-section (1), certified in such manner as may be prescribed, shall be admissible in evidence, in the same manner and to the same extent as the original account.

(4) A debtor to whom a statement of account has been furnished under clause (c) of sub-section (1) and who fails to object to the correctness of the account shall not, by such failure alone be deemed to have admitted the correctness of such accounts.

(5) In the receipt to be given under clause (b) of sub-section (1) or in the statement of account to be furnished under clause (c) of that sub-section, the figures shall be entered only in Arabic numerals.

(6) In any suit or proceeding relating to a loan, if the Court finds that a money-lender has not maintained an account as required by clause (a) of sub-section (1), he shall not be allowed his costs.

(7) If any money-lender fails to give to the debtor or his agent a receipt under clause (b) or a statement of account under clause (c) of sub-section (1), he shall be liable to a fine not exceeding rupees five thousand.

(8) Notwithstanding any agreement between the parties or any law for the time being in force, when a statement is furnished to the debtor under this section on any day during a month, the interest due shall be calculated upto the date the furnishing such statement.

Audit of accounts of money-lender. Act 38 of 1949.

**12.** (1) The accounts of every money lender shall be audited at least once in every year by a person who is a chartered accountant within the meaning of the Chartered Accountants Act, 1949, and the audit report shall be submitted to such officer or authority and before such date as may be specified by the Government in this behalf.

(2) If the audit report under sub-section (1) discloses any irregularity or any contravention or non-compliance of the provisions of this Act or the rules made thereunder or of any of the conditions of the licence, the officer or authority to whom such audit report is submitted may, without prejudice to any other action that may be taken under any other provision of this Act, by order in writing direct the money lender to take such action as may be specified in the order within the time mentioned therein to remedy the

irregularity or to take such steps necessary to comply with the provisions of this Act or the rules made thereunder or of the conditions of licence.

Powers to order production of accounts and powers of entry and inspection.

**13.** (1) Any Licensing Authority or appellate authority, may, for the purposes of this Act, by notice require any money lender,-

(a) to produce or cause to be produced before him any accounts, registers, records or other documents; or

(b) to furnish or cause to be furnished any other information relating to his business, within such time as may be specified in such notice and such money lender shall comply with such requisition.

(2) Any Licensing Authority may, at any reasonable time with or without the assistance of police officers or other officer enter any place of business or office of the money lender and inspect any cash of account, registers, records, safes, vaults, or other documents in such premises.

(3) If any officer referred to in this section, has reason to believe, that the money lender has violated any of the provisions of this Act or the rules made thereunder, he may, for reasons to be recorded in writing, enter and search the place of business of the money lender or any other place which includes any godown, building, vessel, vehicle, box or receptacle, where the money lender keeps or is reasonably believed to be keeping any accounts, registers, other records, or documents relating to his business.

(4) All searches under this section shall, so far as may be made in accordance with the provisions of the Code of Criminal Procedure, 1973. Act No. 2 of 1974.

(5) The Officer making the inspection or search may seize such accounts, registers, records or other documents as he considers necessary and on such seizure, shall grant the money lender a receipt of the things so seized.

(6) The accounts, registers, records or other documents seized under sub-section (5) shal1 not be retained by the officer seizing them, beyond a period of thirty days from the date of the seizure except with the permission of the next higher authority, unless they are required for any prosecution under this Act.

(7) The power conferred by sub-sections (3) and (5) shall include,-

(a) the power to break open any box or receptacle, safe, vault or door of any premises in which any accounts, registers, or records or pledges of the money-lender are kept or reasonably suspected to be kept:

Provided that the power to break open the door shall be exercised only after the owner or any other person in occupation of the premises fails or refuses to open the same on being called upon to do so;

(b) the power to seal any box, receptacle, room or building where any accounts, registers or other documents are kept or reasonably believed to be kept and if the owner or any other person in occupation leaves the premises or refuses to open the box, receptacle, room or building or is not available, then to break open such box, receptacle, room or building on authorisation in writing by the officer referred to in sub-section (3) of this section;

(c) the power to search any person who has got out of or is about to get into or is in any place referred to in sub-section (2) of this section, if the officer has reason to suspect that such person has secreted about his person, any accounts, registers, records or other documents.

Power to summon witnesses and cause production of documents. Act 5 of 1908.

**14.** (1) The Licencing Authority or the Appellate Authority shall for the purposes of this Act, have all the powers conferred on a Civil Court by the Code of Civil Procedure, 1908, in respect of the following matters, namely:-

(a) summoning and enforcing the attendance of any person and examining him on oath or affirmation;

(b) compelling the production of any documents;

(c) impounding of any documents, accounts or other records produced for reasons to be recorded in writing; and

(d) any other matter as may be prescribed.

(2) The officer who impounds the documents, accounts 'or registers of the money-lender shall grant a receipt of the things so impounded to the person concerned.

Assistance of Police Officers

**15.** Any officer authorised to inspect or search under section 13 may seek the assistance of the Officer in-charge of the Police Station having jurisdiction over the area to be inspected or searched and thereupon, such officer of the police station shall render all assistance necessary to the officer for the conduct of such inspection or search.

Entry of wrong sum in bond, etc., to be an offence.

**16.** (1) No money lender shall take any promissory note, acknowledgment, bond or other document in writing which does not state the actual amount of the loan, or which states such amount wrongly or obtain any instrument in which blanks are left to be filled after execution.

(2) Whoever contravenes the provisions of sub-section (1) shall, on conviction, be punished with fine which may extend to twenty thousand rupees or with imprisonment which may extend to three years or with both.

Penalty for salami, batta, dharmada etc.

**17.** If any money lender or his agent takes from a borrower at the time of advancing a loan or deducts out of the principal of such loan any salami, batta, dharmada or other extraction of similar nature by whatever name called, he shall be punishable with fine which may extend to twenty thousand rupees.

Money-lender advancing smaller amount or receiving higher interest than that specified in the accounts to be punishable.

**18.** (1) Any money lender, who actually advances an amount less than the amount shown in his accounts or registers or other documents relating to the loan; or who takes or receives interest or any other charge at a rate higher than the rate shown in the accounts, registers or documents or allowed under this Act, shall be punished with imprisonment for a term which may extend to three years and with fine which may extend to rupees fifty thousand.

(2) If a money lender is convicted of an offence under sub-section (1), after having been previously convicted of such offence, the Court convicting him may order his licence as a money lender be cancelled.

Power to demand additional security.

**19.** (1) Notwithstanding anything contained in sub-section (4) of section 5, the Licensing authority may demand from the money lender additional security at any time, if in the opinion of such authority there is excess of liabilities over the assets of the money-lender at that time:

Provided that while determining the excess of liabilities over the assets, the security furnished by the money-lender under sub-section (4) of section 5 of the Act, shall be treated as assets of the money-lender:

Provided further that in respect of the loans advanced by the money-lender against security in any form, the licensing authority shall have power to revalue or determine the adequacy of the security or securities or revalue any assets for the purpose of determination of excess of liabilities over the assets.

(2) The additional security to be furnished by the money-lender under sub-section (1) shall be equal to the amount of such excess of liabilities over the assets.

(3) The additional security referred to in this section shall be furnished in any of the following forms, namely:-

(a) by deposit in the Government Treasury; or

(b) by deposit with such authority of Government securities including National Savings Certificates; or

(c) by deposit in Post Office, Savings Bank or a Scheduled Bank or a Co-operative Bank and pledging of the pass book thereof, with such authority; or

(d) by guarantee from a bank approved in this behalf by the Licensing Authority, agreeing to pay to the Government on demand the amount of such additional security; or

(e) by security bonds from sureties acceptable to the Licensing Authority for the amount of such additional security.

(4) The additional security furnished by the money-lender shall be retained till, in the opinion of the Licensing Authority, there exists excess of liabilities over the assets of the money-lender.

(5) The additional security retained under sub-section (4) shall be utilised for the payment of the liabilities of the money-lender in connection with his business as money-lender, at the time of winding up of the business or cancellation of the licence, as the case may be.

(6) Any money-lender from whom additional security is demanded under this section and who carries on business without furnishing such security within thirty days of such demand, shall be punished with imprisonment which may extend to six months or with fine which may extend to five thousand rupees or with both.

Cognizance of offences. Act 2 of 1974.

**20.** (1) Notwithstanding anything contained in the Code of Criminal Procedure, 1973, every offence punishable under this Act, shall be cognizable.

(2) No court inferior to that of a Judicial Magistrate of First Class shall try any offence punishable under this Act.

Penalty for molestation of debtor.

**21.** Whoever molests or abets the molestation of any debtor or members of his family for the realisation of any loan shall be punished with imprisonment for a term which may extend to three years and with fine which may extend to rupees fifty thousand.

only of that offence nor shall he, by reason only of that offence, lose his lien on or right to the loan and the interest and other charges, if any, payable in respect thereof.

Power of revision by the Government.

**32.** (1) The Government may on an application, call for and examine the record of any order passed by Licensing Authority or Appellate Authority to satisfy themselves as to the legality, regularity or correctness of such order and if in any case it appears to them, that such order should be modified, annulled or reversed or remitted for reconsideration, they may pass orders accordingly:

Provided that no order under this section adversely affecting a person shall be passed unless that person has had an opportunity of being heard.

(2) No Licencee shall make an application under sub-section (1) unless he has paid the amount against which such revision is sought.

(3) No Licencee shall make an application under sub-section (1) unless he has exhausted the appellate remedy available under the Act.

(4) No application seeking a revision under this section shall be made after expiry of a period of ninety days from the date of such order.

Power of Court.

**33.** No suit or other proceedings shall, except as expressly provided under this Act, be instituted in any Court to set aside or modify any order made under this Act or the rules made thereunder.

Composition of Offences.

**34.** The Licensing Authority or any other officer or authority authorised by the Government in this behalf, may accept from the person who has committed or is reasonably suspected of having committed an offence under this Act, by way of composition of such offence,-

(a) a sum of money equal to the maximum amount prescribed as fine under this Act, if the offence is committed for the first time; and

(b) in other cases, twice the amount of such fine prescribed under the respective sections:

Provided that an offence with respect to which a proceeding is pending before the Court shall not be compoundable.

Forfeiture of illgotten property.

**35.** Where a person has been convicted of any offence punishable under this Act, the Court may, in addition to awarding any punishment, by order in writing, declare that any property, movable or immovable or both, belonging to the person which has been acquired by him or converted with illegal gains got by commission of that offence shall stand forfeited to the Government.

Attachment of properties.

**36.** Where any person is accused of any offence under this Act, it shall be open to the Court trying him, to pass an order that all or any of the properties, movable or immovable or both, belonging to him, shall, during the period of such trial, be attached, and where such trial ends in conviction the property so attached shall be liable to forfeiture to the extent of illegally acquired assets by acting in contravention of the provisions of this Act.

Bar of certain proceedings.

**37.** (1) No suit, prosecution or other proceedings shall lie against any officer or employee of the Government for any act done or purporting to be done under this Act, without the previous sanction of the Government.

(2) No suit, prosecution or other legal proceedings shall be instituted against any person for anything which is, in good faith, done or intended to be done under this Act or the rules made thereunder.

**38.** (1) Government in consultation with the High Court may, by notification, designate any Court as a Special Court to try the offences against the women on sexual exploitation or offences related thereto, in connection with the realisaton of the loan amount punishable under this Act. Designation of Special Court.

(2) The Government shall, after consultation with the High Court specify by notification, the local limits of the area to which the jurisdiction of a Special Court shall extend and may, at any time increase, decrease or alter such limits.

(3) The cases that are filed before the Special Court shall be disposed of within a period of six months.

**39.** The State Government may, by notification in the Andhra Pradesh Gazette, exempt such money lenders, from all or any of the provisions of this Act, subject to such conditions as it may deem fit and for such period as may be specified. Power to exempt.

**40.** (1) The Government may, by notification make rules for carrying out the purposes of this Act. Power to make rules.

(2) In particular and without prejudice to the generality of the foregoing power, such rules may provide for,-

(a) the authority to whom an appeal shall lie against an order of the Licensing Authority;

(b) the form and the particulars to be contained in an application for a licence under this Act;

(c) the terms and conditions subject to which a licence may be granted;

(d) the form in which books, accounts and other documents specified in this Act shall be recorded, maintained, kept or used;

(e) the procedure which should be followed and the powers which may be exercised by the authorities exercising functions, holding inquiries and hearing appeals under this Act;

(f) the charges and expenses which the money-lender may demand from the debtor;

(g) any other matter which is required to be or may be prescribed.

(3) Every rule made under this Act shall, immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislature agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be so, however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

Act not to affect the law relating to relief of agricultural and other indebtedness.

**41.** The provisions of this Act, shall be in addition to and not, in derogation of any other law for the time being in force in the State relating to the relief of indebtedness including indebtedness amongst agriculturists, members of weaker sections and members of Scheduled Castes and Scheduled Tribes.

Repeal and Savings.

**42.** The following enactments are hereby repealed, namely,—

Andhra Pradesh Regulation 19 of 1802.

(i) The Indian Civil Service (Andhra Pradesh) (Andhra Area) Loans Prohibition Regulations, 1802;

Andhra Pradesh Act 7 of 1935.

(ii) The Andhra Pradesh (Andhra Area) Debtors Protection Act, 1934;

Andhra Pradesh Act 1 of 1891.

Provided that section 8 of the Andhra Pradesh General Clauses Act, 1891 shall be applicable in respect of the repeal of the said enactments and section 18 of the said Act shall be applicable as if the said enactment has been repealed and re-enacted by an Andhra Pradesh Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

As on today, there is no consolidated Law governing the money lenders in the State of Andhra Pradesh. The Money Lenders Bill (L.A. Bill No.26 of 2000) was introduced in the A.P. State Assembly in the year 2000 basing on the suggestions of the select committee but the same could not become an Act.

Subsequently, the A.P. Money Lenders Bill, 2015 (L.A.Bill No.28 of 2015) as passed by the Legislature was reserved by the Governor for the consideration and assent of the President under Article 254 (2) of the Constitution of India and sent to Government of India for obtaining the assent of the President.

The said Bill was returned by the Government of India for review and consideration of the Bill.

Accordingly, it has become necessary to undertake the fresh Legislation.

As such it has been decided to enact a fresh Legislation to meet the present requirement by repealing the existing Laws.

The salient features are as below:-

(a) No person shall commence or carry on or continue business as a money lender at any place to which this Act applies without a license obtained under this Act or in contravention of the Act thereof.

(b) The Licensee has to pay security deposit ranging from Rs.5,000/- to Rs. 2.5 Lakhs

(c) License can be refused if the applicant is found guilty of fraud, dishonesty etc.,

(d) Money Lender should exhibit over his shop or place of business, his name with the word 'Money Lender' and its equivalent in regional language.

(e) Maximum rate of interest to be chargeable by Money Lender to be specified by Government.

(f) Power of debtor to deposit money due on loan in the Court:

Where a money lender refuses to accept the whole or any portion of the money or other property due in respect of his loan, the debtor may deposit the said money or property in the Court having jurisdiction to entertain a Suit for recovery of such loan and apply to the Court to record full, or part satisfaction of the loan, as the case may be.

Where any such application is made, the Court shall, after due enquiry pass order regarding full or part satisfaction of the loan as the case may be.

(g) The money lender should keep book of accounts and it should be open for inspection by licensing authority.

(h) Accounts of Money lender shall be Audited at least once in a year.

(i) Power of entry and inspection is provided.

(j) The powers to summon witness and production of documents by the licensing authorities or Appellate Authorities is given.

(k) Punishment for charging higher interest rates than the rate shown in the account is imprisonment upto one year and may extend upto three years with fine which may extend upto Rs. 1.00 Lakh.

(l) Offenses under this Act are made cognizable offences.

(m) Designating a Special Court to try offences against women on sexual exploitation or offences related thereto; and

(n) Composition of offences.

This Bill seeks to achieve the above Objects.

**NIMMAKAYALA CHINARAJAPPA**
DEPUTY CHIEF MINISTER,
(HOME AND DISASTER MANAGEMENT).

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (3), 2, 3, 5, 8, 11, 12, 14, 22, 23, 25, 30, 38, 39 and 40 of the Bill authorize the Government to issue notifications or to make rules in respect of matters specified therein and generally to carry out the purpose of the Act.

As such the notifications so issued, which are intended to cover matters mostly procedural in nature, is to be laid on the Table of both the Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of this bill regarding delegated legislation is thus of normal type and is mainly intended to cover matters of procedure.

**NIMMAKAYALA CHINARAJAPPA**
DEPUTY CHIEF MINISTER,
(HOME AND DISASTER MANAGEMENT).

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Money Lenders Bill, 2017, after it is passed by the Legislature of the State, may be reserved by the Governor for the consideration and assent of the President under article 254 (2) of the Constitution of India.

**NIMMAKAYALA CHINARAJAPPA**
DEPUTY CHIEF MINISTER,
(HOME AND DISASTER MANAGEMENT).

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, నవంబరు 14వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017లోని 25వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో వడ్డీ వ్యాపారము మరియు దానికి సంబంధించిన లేదా అనుషంగికమైన విషయములకు సంబంధించిన శాసనములను ఏకీకరించుటకైన బిల్లు.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో వడ్డీ వ్యాపారము క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ కొరకు నిబంధించుట ఆవశ్యకమైనందున;

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. **సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.**

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుసూచిత ప్రాంతములు మినహా మిగిలిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతముచేయునట్టి ప్రాంతములలో మరియు అట్టి తేదీన అమలులోనికి వచ్చును మరియు అది వేరువేరు ప్రాంతములకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును.

2. ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థము వేరువిధముగా ఉన్ననేతప్ప,- **నిర్వచనములు.**

(1) "అపీలు ప్రాధికారి" అనగా ఈ చట్టము క్రింద అపీలు ప్రాధికారి యొక్క అధికారములను వినియోగించుటకు ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ఎవరేని అధికారి లేదా ప్రాధికారి అని అర్థము;

(2) "బ్యాంకు" అనగా,-

(ఎ) బ్యాంకింగు క్రమబద్ధీకరణ చట్టము, 1949 యొక్క 5వ పరిచ్ఛేదములో నిర్వచించబడిన బ్యాంకింగు కంపెనీ; **1949లోని 10వ చట్టము.**

(బి) భారతీయ స్టేట్ బ్యాంకు చట్టము, 1955 క్రింద ఏర్పాటు చేయబడిన భారతీయ స్టేట్ బ్యాంకు; **1955లోని 23వ చట్టము.**

1959లోని 38వ చట్టము.

(సి) భారతీయ స్టేట్ బ్యాంకు (అనుబంధ బ్యాంకుల) చట్టము, 1959 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (కె)లో నిర్వచించబడిన అనుబంధ బ్యాంకు;

2003లోని 53వ చట్టము.

(డి) పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (సంస్థ బదిలీ మరియు రద్దు) చట్టము, 2003 క్రింద ఏర్పాటు చేయబడిన భారతీయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు లిమిటెడు;

1970లోని 5వ చట్టము.

(ఇ) బ్యాంకింగు కంపెనీల (సంస్థల ఆర్జన మరియు బదిలీ) చట్టము, 1970 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడినట్టి తత్సమానమైన ఒక కొత్త బ్యాంకు;

1976లోని 21వ చట్టము.

(ఎఫ్) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టము, 1976 క్రింద స్థాపించబడిన ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు;

1980లోని 40వ చట్టము.

(జి) బ్యాంకింగు కంపెనీల (సంస్థల ఆర్జన మరియు బదిలీ) చట్టము, 1980 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన తత్సమానమైన ఒక కొత్త బ్యాంకు;

1981లోని 28వ చట్టము.

(హెచ్) భారతీయ ఎగుమతి దిగుమతి బ్యాంకు చట్టము, 1981 క్రింద స్థాపించబడిన భారతీయ ఎగుమతి దిగుమతి బ్యాంకు;

1981లోని 61వ చట్టము.

(ఐ) వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంకు చట్టము, 1981 క్రింద స్థాపించబడిన వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంకు;

1934లోని 2వ చట్టము.

(జె) భారత రిజర్వుబ్యాంకు చట్టము 1934 యొక్క నిబంధనల క్రింద రిజిస్టరు చేయబడినట్టి ఆర్థిక కార్యకలాపాలు జరుపని కంపెనీలు (ఎన్‌బిఎఫ్.సీ);

1987లోని 53వ చట్టము.

(కె) జాతీయ గృహనిర్మాణ బ్యాంకు చట్టము, 1987 క్రింద క్రమబద్ధీకరించబడిన గృహనిర్మాణ ఆర్థిక సహాయ కంపెనీలు (హెచ్ఎఫ్‌సీ);

(3) "ఋణగ్రహీత" అనగా ఋణము మంజూరుచేయబడిన వ్యక్తి అని అర్థము మరియు హితములో లేదా పూచీలోని ఉత్తరదాయి చేరియుండును;

1964లోని 7వ ఆంధ్రప్రదేశ్ చట్టము 1995లోని 30వ ఆంధ్రప్రదేశ్ చట్టము 2002లోని 39వ చట్టము.

(4) "సహకార సంఘము" అనగా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 లేదా ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘముల చట్టము, 1995 లేదా పలు రాష్ట్ర సహకార సంఘముల చట్టము, 2002 క్రింద రిజిస్టరైన లేదా రిజిస్టరైనట్లు భావించబడు సంఘము అని అర్థము;

(5) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(6) "వడ్డీ" అను పదపరిధిలో వాస్తవంగా అప్పు విషయములో ప్రతిఫలముగా లేదా ఇతర విధముగా వడ్డీ వ్యాపారికి అసలుకు మించి అదనముగా చెల్లించిన లేదా చెల్లించదగు మొత్తము ఏ పేరుతో పిలువబడునదైనను చేరియుండును. అయితే, ఈ చట్టపు నిబంధనలననుసరించి ఖర్చులు, ఛార్జీలు లేదా వ్యయములకుగాను వడ్డీ వ్యాపారి శాసనబద్ధముగా ఛార్జి చేసిన ఎట్టి మొత్తముగాని అందు చేరియుండదు;

(7) "లైసెన్సు" అనగా 4వ పరిచ్ఛేదము క్రింద వడ్డీ వ్యాపారికి గ్రాంటుచేయబడిన లైసెన్సు అని అర్థము;

(8) 'లైసెన్సు ఇచ్చు ప్రాధికారి' అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ప్రభుత్వముచే అధిసూచించబడిన అధికారి లేదా ప్రాధికారి అని అర్థము.

(9) "అప్పు" అనగా నగదు రూపములోగాని, వస్తువు రూపములోగాని వడ్డీకి ఇచ్చిన అడ్వాన్సు అని అర్థము. మరియు ఈ పదపరిధిలో న్యాయస్థానము సారతః అడ్వాన్సుగా భావించునట్టి ఏదేని వ్యవహారము చేరియుండును. అయితే, అందు ఈ క్రిందివి చేరియుండవు, అవేవనగా,-

(ఎ) ఒక ప్రభుత్వములో తపాలా కార్యాలయ పొదుపు బ్యాంకులో లేదా ఒక బ్యాంకులో లేదా కంపెనీల చట్టము, 2013లో నిర్వచింపబడిన కంపెనీలో లేదా సహకార సంఘములో డిపాజిటు చేసిన డబ్బు లేదా ఇతర ఆస్తి; 2013లోని 18వ చట్టము.

(బి) భారత సెక్యూరిటీలు మరియు మారకపు బోర్డు చట్టము, 1992 (ఎస్ఇబిఐ) క్రింద స్థాపించబడిన భారత సెక్యూరిటీలు మరియు మారకపు బోర్డు యొక్క మార్గ దర్శకముల క్రింద ఇవ్వబడిన మరియు చేయబడిన వినియమముల క్రింద ఏదేని ఇతర పత్రము ద్వారా వాటా మూలధనము, డిబెంచరు లేదా బాండు రూపంలో సేకరించిన పైకము; 1992లోని 15వ చట్టము.

(సి) భారత ప్రభుత్వము లేదా ఏదేని రాష్ట్ర ప్రభుత్వము సేకరించిన ఏదేని అప్పు క్రింద ఇచ్చిన అడ్వాన్సు;

(డి) బ్యాంకు లేదా సహకార సంఘము ఇచ్చిన అడ్వాన్సు లేదా భవిష్యనిధి చట్టము, 1925 వర్తించు భవిష్యనిధి నుండి ఇచ్చిన అడ్వాన్సు; 1925లోని 19వ చట్టము.

(ఇ) ప్రభుత్వముగాని, ప్రభుత్వము తరఫున అడ్వాన్సులు ఇచ్చుటకు దానిచే ప్రాధికారమీయబడిన ఎవరేని వ్యక్తిచే గాని లేదా ఏదేని స్థానిక ప్రాధికార సంస్థ గాని ఇచ్చిన అడ్వాన్సు;

(ఎఫ్) ప్రభుత్వము అధిసూచన ద్వారా నిర్దిష్టపరచిన ఎవరేని ప్రాధికారి ఇచ్చిన అడ్వాన్సు;

(జి) వడ్డీ వ్యాపారము కాకుండా, ఏదేని వ్యాపారమును చేయుచున్న యదార్థ డీలరు అట్టి మామూలు వ్యాపార సరళిలో ఇచ్చిన అడ్వాన్సు;

(హెచ్) ఏదేని చిట్ ఫండ్ పథకము లేదా చిట్ క్రింద రిజిస్టరు చేయబడిన ఏదేని నిధి లేదా శాశ్వతనిధి దాని సభ్యులకు ఇచ్చిన అడ్వాన్సు;

(10) "బలహీన వర్గములకు చెందిన సభ్యుడు" అనగా అన్ని వనరుల నుండి వచ్చిన మొత్తము ఆదాయము కలిపి, ప్రభుత్వము ఆయా సమయములందు నిర్దిష్టపరచునట్టి మొత్తమునకు మించనట్టి ఆదాయము కలిగిన ఎవరేని వ్యక్తి అని అర్థము;

(11) "వడ్డీ వ్యాపారి" అనగా అప్పులు ఇచ్చి వాటిని తిరిగి వసూలు చేసుకొను వ్యాపారమే తన ప్రధాన లేక అనుబంధ వృత్తిగాగల లేక అట్టి వ్యాపార సరళిలో డిపాజిట్ లను అంగీకరించు ఒక వ్యక్తి అని అర్థము మరియు ఈ పదపరిధి యందు, అతని ప్రధాన వ్యాపార స్థలము యొక్క బ్రాంచి కార్యాలయమునకు లేదా అనుసంధాయక కార్యాలయమునకు లేదా ఏ పేరుతో పిలువబడినప్పటికి ఏదేని ఇతర కార్యాలయమునకు బాధ్యత వహించుటకు అతనిచే నియమించబడిన ఎవరేని వ్యక్తి చేరియుండును. అయితే ఈ క్రిందివి చేరియుండవు, అవేవనగా,-

(ఎ) బ్యాంకు లేదా సహకార సంఘము;

1956లోని 31వ చట్టము. (బి) జీవిత బీమా కార్పొరేషను చట్టము, 1956 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన భారతీయ జీవిత బీమా కార్పొరేషను;

1913లోని 7వ చట్టము. (సి) భారతీయ కంపెనీల చట్టము, 1913 క్రింద నిగమిత మొనర్చబడిన భారతీయ పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి కార్పొరేషను లిమిటెడు;

1948లోని 15వ చట్టము. (డి) పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషను చట్టము, 1948 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషను;

1951లోని 63వ చట్టము. (ఇ) రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ల చట్టము, 1951 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన రాష్ట్ర ఆర్థిక కార్పొరేషను; లేదా

(ఎఫ్) పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనమండలిచే ఒక చట్టము ద్వారా లేదా దాని క్రింద స్థాపించబడియుండి ఆ చట్టపు నిబంధనలననుసరించి ఏదేని అప్పు లేదా అడ్వాన్సును మంజూరు చేయు ఏదేని సంస్థ; లేదా

(జి) నిగమిత మొనర్చబడినను, లేకున్నను ప్రభుత్వముచే అధిసూచన ద్వారా మినహాయించబడినట్టి పబ్లికు రంగములోని ఏదేని ఇతర సంస్థ;

**విశదీకరణ-1**:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అప్పులు ఇచ్చి తిరిగి వసూలు చేసుకొను వ్యాపారమును సాగించు వ్యక్తి రాష్ట్రము వెలుపల నివసించుచున్న యెడల, రాష్ట్రములో నివసించు అట్టి వ్యక్తి యొక్క ఏజెంటును ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తం ఆ వ్యాపారమునకు సంబంధించిన వడ్డీ వ్యాపారిగా భావించవలెను.

**విశదీకరణ-2**:- విశదీకరణ-1, 2వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (12), 4వ పరిచ్ఛేదము, 21వ పరిచ్ఛేదము 22వ పరిచ్ఛేదము మరియు 25వ పరిచ్ఛేదము యొక్క ప్రయోజనముల నిమిత్తము "వ్యక్తి" అను పదమునందు "ఫర్మ లేదా ఉమ్మడి కుటుంబము" చేరియుండును.

(12) ఒక వ్యక్తి తనకు రావలసిన మొత్తము చెల్లింపు కొరకు ఋణగ్రహీతను లేదా అతని కుటుంబ సభ్యులను వేధించినట్లు ఈ క్రింది సందర్భములలో భావించవలెను, అవేవనగా:-

(ఎ) ఋణగ్రహీత చేయుటకు హక్కు కలిగిన ఏదేని చర్యను చేయకుండా ఆటంక పరచుటకు ప్రయత్నించిన లేదా ఆయన చేయుటకు హక్కులేనట్టి ఏదేని పనిని, చేయునట్లు చేసిన యెడల;

(బి) ఋణగ్రహీత లేదా అతని కుటుంబ సభ్యులను ఆటంకపరచిన లేదా హింసించిన లేదా భయపెట్టిన యెడల లేదా ఒక చోట నుండి మరొక చోటునకు నిరంతరం వెంటపడిన యెడల లేదా అతని సొంతమైయున్న లేదా అతడు ఉపయోగించుచున్న ఏదేని ఆస్తిలో జోక్యం చేసుకొనిన యెడల లేదా ఏదేని అట్టి ఆస్తి అతనికి దక్కకుండా చేసిన లేక అతడు ఆ ఆస్తిని ఉపయోగించు కొనుటలో ఆటంకపరచిన యెడల;

(సి) ఋణగ్రహీత సందర్శించు లేదా నివసించు, పనిచేయు లేదా వ్యాపారము చేసుకొనునట్టి ఇల్లు లేదా ఇతర స్థలము వద్ద లేదా ఆ సమీపములో తిరుగాడు చుండిన యెడల;

(డి) ఋణగ్రహీత కుటుంబ సభ్యులను లేదా ఋణగ్రహీతను చికాకుపరచునట్లు లేదా వారిని భయపెట్టునట్టి ఏదేని కార్యము చేసిన యెడల; లేదా

(ఇ) ఋణగ్రహీత లేదా ఆతని ఆస్తికి హాని లేదా ప్రమాదము కలిగించు లేదా కలిగించగల రీతిలో అతడు సంచరించునెడల లేదా వ్యవహరించు నెడల,-

ఆ వ్యక్తి ఋణగ్రహీతను పీడించినట్లుగా భావించవలెను.

(13) "అధిసూచన" అనగా, ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచిత" అను పదమును తదనుగుణంగా అన్వయించు కొనవలెను;

(14) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(15) అప్పుకు సంబంధించి "అసలు" అనగా ఋణగ్రహీతకు వాస్తవముగా ఇచ్చిన మొత్తము అని అర్థము;

(16) "సంవత్సరము" అనగా ఆర్థిక సంవత్సరము యొక్క ఏప్రిలు మొదటి తేదీతో ప్రారంభమై తరువాతి సంవత్సరపు మార్చి ముప్పై ఒకటవ తేదీతో ముగియు కాలావధి అనిఅర్థము;

లైసెన్సు ఇచ్చు ప్రాధికార సంస్థ యొక్క అధిసూచన.

3. ప్రభుత్వము, ఎవరేని పబ్లికు అధికారిని వడ్డీ వ్యాపారులకు లైసెన్సు ఇచ్చు ప్రాధికారులుగా ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము అధిసూచించవచ్చును మరియు అట్టి ప్రతి ప్రాధికారి యొక్క అధికారితా పరిధిలోపల ఆతను తన అధికారములను వినియోగించు మరియు కర్తవ్యములను నిర్వర్తించు ప్రాంతములను నిర్వచించవచ్చును.

వడ్డీ వ్యాపారి లైసెన్సును పొందుట.

4. (1) ఈ చట్టము వర్తించు స్థలములోనైనను, ఈ చట్టము క్రింద పొందిన లైసెన్సు లేకుండా లేదా అందలి నిబంధనలను ఉల్లంఘించుచూ ఏ వ్యక్తిగాని వడ్డీ వ్యాపారిగా వ్యాపారమును ప్రారంభించరాదు లేదా చేయరాదు లేదా కొనసాగించరాదు;

(2) వడ్డీ వ్యాపారి ఒకటి కంటే ఎక్కువ దుకాణములను లేదా వ్యాపార స్థలములను అదే పట్టణములోగాని గ్రామములోగాని లేక వేరువేరు పట్టణములలో లేక గ్రామములలోగాని కలిగియున్నచో అతడు అట్టి ప్రతి దుకాణమునకు లేదా వ్యాపార స్థలమునకు సంబంధించి విడివిడిగా లైసెన్సులను పొందవలెను;

(3) (ఎ) వడ్డీ వ్యాపారి రిజిస్ట్రీకృత ఫర్మ్ అయినచో లైసెన్సును ఆ ఫర్మ్ పేరుతో పొందవలెను;

(బి) వడ్డీ వ్యాపారి ఒక అవిభక్త ఉమ్మడి కుటుంబమైనచో లైసెన్సులో పేర్కొనిన మాదిరిగా మేనేజరు లేదా సందర్భానుసారముగా కర్త పేరుతో లైసెన్సును పొందవలెను;

2013లోని 18వ చట్టము.

(సి) వడ్డీ వ్యాపారి కంపెనీల చట్టము, 2013 క్రింద రిజిస్టరు చేయబడనవసరములేని ఎవరేని ఇతర వ్యక్తుల సంఘము అయినచో, అట్టి ప్రతి వ్యక్తి తాను ఆ సంఘ సభ్యునిగా పేర్కొనుచూ తన పేరుతో విడిగా లైసెన్సును పొందవలెను;

1932లోని 9వ చట్టము.

అయితే, ఈ ఉప-పరిచ్ఛేదములో నున్నదేదియు భాగస్వామ్య చట్టము, 1932 యొక్క 69వ పరిచ్ఛేదపు అమలుకు భంగము కలిగించదు.

5. (1) వడ్డీ వ్యాపారి లైసెన్సు కొరకు చేయబడు ప్రతి దరఖాస్తును విహితపరచబడునట్టి రీతిలో మరియు విహితపరచబడునట్టి లైసెన్సు ఫీజుతో లైసెన్సు ఇచ్చు ప్రాధికారికి వ్రాతమూలకముగా చేసుకొనవలెను. లైసెన్సు మంజూరు చేయుట మరియు నిరాకరించుట.

(2) పూర్తిగా దరఖాస్తు అందిన తేదీ నుండి ముప్పది దినముల కాలావధి లోపల సదరు ప్రాధికారి లైసెన్సు మంజూరుచేయవలెను లేదా దరఖాస్తును నిరాకరించవచ్చును. అలా చేయని యెడల లైసెన్సు మంజూరు చేయబడినట్లు భావించవలెను.

(3) ప్రతి లైసెన్సును విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి షరతులకు లోబడి అది ఉప-పరిచ్ఛేదము (4)లో నిబంధించిన విధముగా సెక్యూరిటీ డిపాజిట్లు చెల్లింపు జరిగిన మీదట మంజూరుచేయవలెను. అట్టి డిపాజిటు చెల్లింపును, భారతీయ రిజర్వు బ్యాంకు చట్టము, 1934 యొక్క నిబంధనలననుసరించియు, నాన్ బ్యాంకింగు ఆర్థిక కంపెనీల (రిజర్వు బ్యాంకు) ఆదేశములు, 1977 క్రింద భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ణయించిన వడ్డీ రేటుకు మించని రేట్లలోను అంగీకరించవలెను. 1934లోని 2వ చట్టము.

(4) ఈ క్రింది పట్టికలోని గడి (1)లో నిర్దిష్టపరచిన ప్రతి లైసెన్సుదారు, విహితపరచబడునట్టి సమయములోపల మరియు అట్టి రీతిలో, తాను కలిగియున్న ప్రతియొక లైసెన్సుకు సంబంధించి, సదరు పట్టికలోని గడి (2)లో దానికి అనుగుణమైన నమోదులో నిర్దిష్టపరచిన మొత్తమును, లైసెన్సు షరతులను విధిగా పాటించుటకొరకు, సెక్యూరిటీగా ప్రభుత్వ ఖజానాలో డిపాజిటు చేయవలెను.

**విశదీకరణ:-** సందేహముల నివృత్తికొరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము వెలుపల తన ప్రధాన వ్యాపార స్థలమును కలిగిఉండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోపల దాని బ్రాంచి కార్యాలయము లేదా బ్రాంచి కార్యాలయములు లేదా అనుసంధాయక కార్యాలయము లేక ఏ పేరుతో పిలిచినను ఏదేని ఇతర కార్యాలయమును కలిగి ఉన్న వడ్డీ వ్యాపారి సందర్భానుసారము అట్టి బ్రాంచి లేదా బ్రాంచీలలో ఒక్కొక్క దానికి లేదా అనుసంధాయక కార్యాలయమునకు లేదా ఏదేని ఇతర కార్యాలయమునకు సంబంధించి, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద సెక్యూరిటీ డిపాజిటు చేయవలసియుండునని ఇందుమూలముగా ప్రఖ్యానించడమైనది.

## పట్టిక

| వరుస సంఖ్య | (1) | (2) |
|---|---|---|
| 1. | సంవత్సరములో ఒక లక్ష రూపాయలకు మించని మొత్తమును అప్పులిచ్చు లైసెన్సుదారు. | ఐదు వేల రూపాయలు |
| 2. | సంవత్సరములో ఒక లక్ష రూపాయలకు మించి, అయితే ఐదు లక్షల రూపాయలకు మించని మొత్తమును అప్పులిచ్చు లైసెన్సుదారు. | పది వేల రూపాయలు |
| 3. | సంవత్సరములో ఐదు లక్షల రూపాయలకు మించి, అయితే పది లక్షల రూపాయలకు మించని మొత్తమును అప్పులిచ్చు లైసెన్సుదారు. | యాభై వేల రూపాయలు |
| 4. | సంవత్సరములో పది లక్షల రూపాయలకు మించి, అయితే ఇరవైఐదు లక్షల రూపాయలకు మించని మొత్తమును అప్పులిచ్చు లైసెన్సుదారు. | ఒక లక్ష రూపాయలు |
| 5. | సంవత్సరములో ఇరవై ఐదు లక్షల రూపాయలకు మించి, అయితే యాభై లక్షల రూపాయలకు మించని మొత్తమును అప్పులిచ్చు లైసెన్సుదారు. | ఒక లక్షా యాభై వేల రూపాయలు |
| 6. | సంవత్సరములో యాభై లక్షల రూపాయలకు మించిన మొత్తమును అప్పులిచ్చు లైసెన్సుదారు. | రెండు లక్షల రూపాయలు/. టెలిస్కోపిక్ ఇంక్రిమెంట్లు. |

(5) ఉప-పరిచ్ఛేదము (4) యొక్క ప్రయోజనముల నిమిత్తము, సెక్యూరిటీ చెల్లించవలసిన సంవత్సరమునకు లైసెన్సుదారు అప్పుఇచ్చిన మొత్తమును గత సంవత్సరములో అతడు అప్పు ఇచ్చిన వెరశి మొత్తముగా భావించవలెను:

అయితే, కొత్త లైసెన్సుదారు లేదా గత సంవత్సరములో కొంతభాగము వరకు మాత్రమే లైసెన్సు కలిగియున్న వ్యక్తి విషయములో సెక్యూరిటీ మొత్తమును, ఆ సంవత్సరములో అతడు అప్పు ఇవ్వగల మొత్తమునకు సంబంధించి, విహితప్రరూపములో, లైసెన్సు ఇచ్చు ప్రాధికారి వద్ద విహితరీతిలో ఫైలు చేసిన ప్రఖ్యానపు ప్రాతిపదికపై, నిర్ధారణ చేయవలెను.

(6) లైసెన్సు ఇచ్చు ప్రాధికారి, తాను సంతృప్తి చెందినయెడల, వ్రాతపూర్వకమైన ఉత్తర్వు ద్వారా లైసెన్సు మంజూరు చేయుటకు తిరస్కరించవచ్చును,-

(ఎ) లైసెన్సు మంజూరు కొరకైన దరఖాస్తు విషయములో, దరఖాస్తుదారు ఈ చట్టపు నిబంధనలను లేదా దాని క్రింద చేసిన నియమములను పాటించలేదని; లేక

(బి) దరఖాస్తుదారు ఈ చట్టములో ఏదేని ఆవశ్యకతను పాటించుటలో బుద్ధిపూర్వకముగా లేదా తెలిసియుండియు వ్యతిక్రమణ చేసినాడని; లేక

(సి) దరఖాస్తుదారు,-

(i) వడ్డీ వ్యాపార నిర్వహణలోగాని అందుకు సంబంధించిన వ్యవహారములో గాని ఏదేని మోసము లేదా నిజాయితీ లేకుండుటలో తెలిసియుండియు పాల్గొనెనని లేదా అందుకు మౌనానుకూలతను తెలియజేసెనని; లేదా

(ii) ఈ చట్టము క్రింద లేదా వడ్డీ వ్యాపారము విషయములో లేదా దాని నిర్వహణకు సంబంధించి తత్సమయమున అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనము క్రింద శిక్షింపదగిన అపరాధము చేసినట్లు కనుగొనడమైనదని; లేదా

(డి) లైసెన్సుదారుని గత లైసెన్సు రద్దుచేయబడిన ఆరు మాసముల లోపల దరఖాస్తు చేయబడినదని-

లైసెన్సు ఇచ్చు ప్రాధికారి విశ్వసించినచో, అతడు వ్రాతమూలకమైన ఉత్తర్వు ద్వారా లైసెన్సు మంజూరు చేయుటను నిరాకరించవచ్చును.

(7) ఉప-పరిచ్ఛేదము (6) క్రింద లైసెన్సు ఇచ్చు ప్రాధికారి యొక్క ప్రతి ఉత్తర్వును విహితరీతిలో దరఖాస్తుదారుకు అందజేయవలెను.

(8) దరఖాస్తుదారు, తన నియంత్రణలో లేని కారణముల వలన, ఈ చట్టము క్రింద లైసెన్సుకొరకు, 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనిన కాలావధి లోపల దరఖాస్తు చేయలేక పోయినాడని లైసెన్సు ఇచ్చు ప్రాధికారి విశ్వసించినచో, విహితపరచిన లైసెన్సు ఫీజుకు సమానమైన పెనాల్టీ చెల్లింపుకు లోబడి తొంబది దినముల గరిష్ఠ కాలావధి వరకు గల జాప్యమును పరిగణనలోనికి తీసుకొనకుండా ఆయన లైసెన్సును మంజూరుచేయ వచ్చును.

(9) ఈ చట్టము క్రింద మంజూరు చేసిన ప్రతి లైసెన్సు, మూడు సంవత్సరముల కాలావధి పాటు అమలులో ఉండును.

(10) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద మంజూరు చేసిన లైసెన్సు లేదా ఉపపరిచ్ఛేదము (2) క్రింద మంజూరు చేయబడినట్లు భావించిన లైసెన్సు దాని కాలావధి ముగియుటకు కనీసము రెండు మాసములకు ముందు దరఖాస్తు చేయబడిన మీదట నవీకరించబడవలెను. మరియు (1) నుండి (9) వరకు గల ఉప-పరిచ్ఛేదములలోని నిబంధనలు లైసెన్సు మంజూరుకు సంబంధించి వర్తించునట్లుగానే దాని నవీకరణ విషయంలో కూడ వర్తించును.

(11) లైసెన్సు ఇచ్చు ప్రాధికారి, లైసెన్సును నవీకరించుటకు నిరాకరించు ఉత్తర్వులను వడ్డీ వ్యాపారి యొక్క ప్రస్తుత లైసెన్సు ముగియు లోపల అతనికి అందజేయనిచో, వడ్డీ వ్యాపారి అట్టి ముగింపుతో నిమిత్తము లేకుండా, నవీకరణ కొరకైన దరఖాస్తుపై అతనికి ఉత్తర్వులు అందునంత వరకు అతనికి చెల్లుబడి గల లైసెన్సు ఉన్నట్లు భావించవలెను.

(12) ఈ పరిచ్ఛేదములో ఉన్నదేదియు కాలావధి ముగిసిన లేదా నవీకరించబడని లైసెన్సుగల వడ్డీ వ్యాపారి, లైసెన్సు అమలులో ఉన్న కాలావధిలో ఇచ్చిన ఏదేని అప్పు వసూలు చేసుకొనుటకు చర్యలు తీసుకొను హక్కు లేకుండా చేయునని భావించరాదు.

వడ్డీ వ్యాపారులు తమ పేర్లను ప్రదర్శించుట.

6 ప్రతి వడ్డీ వ్యాపారి, తన దుకాణము లేదా వ్యాపార స్థలములో "వడ్డీ వ్యాపారి" అని మరియు ప్రాంతీయ భాషలో అందుకు సమానమైన పదములతో పాటు తన పేరును ఎల్లప్పుడూ ప్రదర్శించవలెను.

వడ్డీ వ్యాపారి వ్యాపార స్థలము యొక్క మార్పు.

7. ఏ వడ్డీ వ్యాపారిగాని లైసెన్సు ఇచ్చు ప్రాధికారికి ముందుగా తెలియజేయ కుండాను, క్రొత్త వ్యాపార స్థలము యొక్క చిరునామాను గూర్చి తన లైసెన్సుపై తగురీతిగా పీటీ వ్రాత లేకుండాను వ్యాపార స్థలమును మార్చరాదు.

వడ్డీ వ్యాపారులు ఛార్జీ చేసే వడ్డీ రేట్లపై పరిమితి.

8. (1) ప్రభుత్వము ఆయాసమయములందు అధిసూచన ద్వారా వడ్డీ వ్యాపారులు ఏదేని స్థానిక ప్రాంతములో ఛార్జీచేయు వడ్డీ యొక్క గరిష్ఠ రేట్లను నిర్ధిష్ఠపరచవచ్చును మరియు హామీ గల మరియు హామీ లేని అప్పులకు సంబంధించి ప్రత్యేక వడ్డీ రేట్లను నిర్ధిష్ఠపరచవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రభుత్వము నిర్ణయించిన గరిష్ఠ రేటుకు మించి ఎవరేని వడ్డీ వ్యాపారి అధిక వడ్డీ రేటును ఛార్జీ చేసిన లేదా వసూలు చేసినచో, ఈ చట్టము క్రింద అతడు శిక్షకు పాత్రుడగును.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచించబడిన గరిష్ఠ రేటుకు వడ్డీ రేట్లతో చోటుచేసుకుంటున్న మార్పులు, వ్యవహారముల ఖర్చు, పెట్టుబడి ఖర్చు, నష్టభయం

మరియు అప్పులకు సంబంధించిన పరిపాలనా ఖర్చులను పరిగణనలోనికి తీసుకొని లెక్కించవలెను.

(4) వడ్డీ వ్యాపారులు, హామీ గల మరియు హామీ లేని అప్పులపై వారు ఛార్జీ చేయు వడ్డీరేట్లను వారి ఆవరణలలో ప్రముఖంగా కన్పించు ప్రదేశములలో ప్రదర్శించవలెను.

ఋణములపై తిరిగి రాబట్టదగిన వడ్డీ మొత్తపు గరిష్టపరిమితి మరియు కొన్ని సందర్భములలో ఋణముల నుండి విముక్తి.

9. (1) ఏ వడ్డీ వ్యాపారి, అతనిచే ఈయబడిన ఏదేని అప్పుకు సంబంధించి అసలు మొత్తమునకు మించిన మొత్తములను వడ్డీ రూపంలో వసూలు చేయరాదు.

(2) వడ్డీ వ్యాపారి, ఏదేని అప్పుకు సంబంధించి ఋణగ్రస్థుని నుండి అసలు అప్పుకు సమానమైన లేక దాని కంటే ఎక్కువ మొత్తమును వసూలుచేసినచో, ఆ అప్పు తీర్చబడినట్లుగా భావించబడవలెను మరియు అంత కంటే ఎక్కువగా వసూలు చేసిన మొత్తమును వడ్డీ వ్యాపారి ఋణగ్రస్థునికి వాపసు చేయవలెను.

రావలసి ఉన్న ఋణము తాలూకు డబ్బును న్యాయ స్థానములో డిపాజిటు చేయు అధికారము.

10. (1) వడ్డీ వ్యాపారి, తాను ఇచ్చిన అప్పుకు సంబంధించి రావలసిన డబ్బును లేదా ఇతర ఆస్తిని పూర్తిగా లేదా అందులోని భాగమును స్వీకరించుటకు నిరాకరించినపుడు, అట్టి అప్పును వసూలు చేయు నిమిత్తము దావాను నిర్వహించుటకు అధికారిత గల న్యాయ స్థానములో సదరు డబ్బును లేదా ఆస్తిని ఋణగ్రస్థుడు డిపాజిటు చేయవచ్చును మరియు అప్పుకు సంబంధించి పూర్తి తీరుదలను లేదా సందర్భానుసారముగ పాక్షిక తీరుదలను రికార్డు చేయవలసినదని న్యాయస్థానమునకు దరఖాస్తు చేయవచ్చును.

(2) ఏదేని అట్టి దరఖాస్తు చేయబడిన యెడల, న్యాయస్థానము తగురీతిగా పరిశీలన జరిపిన తరువాత అప్పు యొక్క పూర్తి తీరుదల లేదా సందర్భానుసారముగ పాక్షిక తీరుదలను రికార్డు చేయుచు ఉత్తర్వులు చేయవలెను.

(3) దావాల విచారణ నిమిత్తము సివిలు ప్రక్రియా స్మృతి, 1908లో వివరించిన ప్రక్రియ వీలైనంత వరకు ఈ పరిచ్ఛేదము క్రింద దరఖాస్తులకు వర్తింపజేయవలెను. 1908లోని 5వ చట్టము.

(4) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద న్యాయస్థానము చేసిన ఉత్తర్వు సివిలు ప్రక్రియా స్మృతి, 1908లోని 47వ పరిచ్ఛేదపు అర్థము లోపల డిక్రీ అమలు, ఉన్మోచన లేదా తీరుదలకు సంబంధించినదైనచో ఎట్లో అట్లే, ఆ ఉత్తర్వు యొక్క ధృవీకృత నకలును పొందుటకు పట్టిన కాలమును మినహాయించి, ముప్పది దినముల లోపల ఆ ఉత్తర్వుపై అపీలు చేసుకొన వచ్చును. 1908లోని 5వ చట్టము.

వడ్డీ వ్యాపారులు పుస్తకములను నిర్వహించుట, రశీదులు మొదలైన వాటిని ఇచ్చుట.

11. (1) ప్రతి వడ్డీ వ్యాపారి,-

(ఎ) ప్రతి ఋణమునకు సంబంధించి వేర్వేరుగా,--

(i) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా;

(ii) అప్పు తేదీ, అప్పు తాలూకు అసలు మొత్తము మరియు అప్పుపై విధించిన వడ్డీ రేటు; మరియు

(iii) అప్పుకు సంబంధించి వడ్డీ వ్యాపారికి ముట్టిన ప్రతి చెల్లింపు మొత్తం, అట్టి చెల్లింపు జరిపిన తేదీని;

2000లోని 21వ చట్టము.

సమాచార సాంకేతిక చట్టము, 2000 యొక్క పరిచ్ఛేదము 2 యొక్క ఖండము (టి)లో నిర్వచించబడిన ఎలక్ట్రానిక్ రికార్డుతోసహా చూపు లెక్కను క్రమం ప్రకారం వ్రాసియుంచి, నిర్వహించవలెను లేదా వ్రాయించి నిర్వహింపజేయవలెను;

(బి) ఋణగ్రహీత చెల్లించిన ప్రతి మొత్తమునకు తగురీతిగా సంతకము చేసి, అవసరమైనచో అట్టి చెల్లింపు సమయములో స్టాంపువేసి, అతనికి లేదా అతని ఏజెంటుకు రశీదునీయవలెను;

(సి) ఋణగ్రహీత వ్రాతమూలకముగా చేసిన అభ్యర్థనపై అతనికిగాని, ఆ అభ్యర్థనలో ఆ విషయమై అతడు పేర్కొన్న ఎవరేని వ్యక్తికిగాని, ఖండము (ఎ)లో పేర్కొనిన వివరములను మరియు అసలు, వడ్డీ నిమిత్తము ఇంకనూ బాకీ ఉన్న మొత్తమును కూడా తెలియజేయుచూ, వడ్డీ వ్యాపారి లేదా అతని ఏజెంటు సంతకము చేసిన లెక్క వివరణను ఈయవలెను మరియు అందునిమిత్తం ప్రభుత్వము ఫీజుగా విహితపరచునట్టి పైకమును ఛార్జీ చేయవచ్చును; మరియు

(డి) తాను ఇచ్చిన అప్పులకు సంబంధించి విహితపరచబడునట్టి రిటర్నులను అట్టి ప్రరూపములోను మరియు అట్టి సమయములలోను సంబంధిత లైసెన్సు ఇచ్చు ప్రాధికారికి సమర్పించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనిన అన్ని రికార్డులు లేదా పుస్తకములు, లెక్కలు మరియు దస్తావేజులలో చేయబడిన నమోదులు ఇంగ్లీషులో లేదా విహితపరచ బడునట్టి స్థానిక భాషలో ఉండవలెను. మరియు అన్ని అట్టి పుస్తకములు, లెక్కలు మరియు దస్తావేజులను, లైసెన్సు ఇచ్చు ప్రాధికారి తనిఖీ నిమిత్తము అందుబాటులో ఉంచవలెను.

1872లోని 1వ చట్టము.

(3) భారత సాక్ష్య చట్టము, 1872లో ఏమి ఉన్నప్పటికిని, ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ)లో పేర్కొనినట్టియు, విహితపరచబడిన రీతిలో ధృవీకరించబడినట్టియు లెక్క ప్రతిని, అసలు లెక్క ఏరీతిలో లేదా ఏ మేరకు సాక్ష్యముగా అనుమతించబడునో ఆ మేరకు సాక్ష్యముగా అనుమతించవలెను.

(4) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (సి) క్రింద లెక్క వివరణ సమకూర్చబడి దాని శుద్ధతను గూర్చి ఆక్షేపణ తెలియజేయుటకు విఫలుడైన ఋణగ్రహీత,

కేవలము అట్టి వైఫల్యము వలన మాత్రమే అట్టి లెక్క యొక్క శుద్ధతను అంగీకరించినట్లు భావించరాదు.

(5) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద ఇచ్చు రశీదులోను లేదా ఆ ఉప-పరిచ్ఛేదపు ఖండము (సి) క్రింద సమకూర్చే లెక్కకు సంబంధించిన వివరణలోను అంకెలను అరబిక్ అంకెలలో మాత్రమే నమోదు చేయవలెను.

(6) అప్పుకు సంబంధించిన ఏదేని దావా లేదా ప్రొసీడింగులో, ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎ) క్రింద అవసరమైన లెక్కను వడ్డీ వ్యాపారి నిర్వహించలేదని న్యాయస్థానము అభిప్రాయపడినచో అతనికి ఖర్చులను అనుమతించరాదు.

(7) ఎవరేని వడ్డీ వ్యాపారిఋణగ్రహీతకులేదా అతని ఏజెంటుకు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బి) క్రింద కోరబడిన రశీదును లేక ఖండము (సి) క్రింద లెక్క వివరణను సమకూర్చనియెడల, ఐదువేల రూపాయలకు మించని జరిమానాకు అతడు పాత్రుడై యుండును.

(8) పక్షకారుల మధ్యగల ఏదేని కరారులో లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో ఏమి ఉన్నప్పటికినీ, మాసములో ఏదేని దినమున ఈ పరిచ్ఛేదము క్రింద ఋణగ్రహీతకు వివరణ సమకూర్చబడిన యెడల, అట్టి వివరణ సమకూర్చబడిన తేదీ వరకు రావలసి ఉన్న వడ్డీని మాత్రమే లెక్కకట్టవలెను.

**వడ్డీ వ్యాపారి యొక్క అక్కౌంట్ల ఆడిటు. 1949లోని 38వ చట్టము.**

12. (1) ప్రతి వడ్డీ వ్యాపారి అక్కౌంట్లను కనీసము సంవత్సరమునకొకసారి, ఛార్టర్డు అక్కౌంటెంట్ల చట్టము, 1949 యొక్క అర్థ పరిధిలోపల ఛార్టర్డు అక్కౌంటెంటు ద్వారా ఆడిటు చేయించవలెను. ఆ ఆడిటు రిపోర్టును ఈ విషయములో ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి అధికారి లేదా ప్రాధికారికి, అట్టి నిర్దిష్ట తేదీలోపల సమర్పించవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద సమర్పించబడిన ఆడిటు రిపోర్టులో ఏదేని క్రమరాహిత్యత గలదని లేదా ఈ చట్టపు నిబంధనలకు లేదా దాని క్రింద చేయబడిన నియమములు లేదా లైసెన్సులోని ఏవేని షరతులకు ఏదేని ఉల్లంఘన జరిగినదని లేదా వాటిని పాటించలేదని ఆడిటు రిపోర్టు సమర్పించబడిన అధికారి లేదా ప్రాధికారి కనుగొన్న యెడల, ఆయన ఈ చట్టపు ఏదేని ఇతర నిబంధన క్రింద తీసుకొను ఏదేని చర్యకు భంగము కలుగకుండా, వ్రాతమూలకమైన ఉత్తర్వు చేయుట ద్వారా, అట్టి క్రమరాహిత్యతను నివారించుటకు, ఉత్తర్వులో నిర్దిష్టపరచినట్టి చర్యను, అందులో పేర్కొనిన సమయములోపల తీసుకొనవలసిందిగా లేక ఈ చట్టము లేదా దాని క్రింద చేయబడిన నియమములు లేదా లైసెన్సు యొక్క నిబంధనలను పాటించుటకు అవసరమైనట్టి చర్యలు తీసుకొనవలసిందిగా, వడ్డీ వ్యాపారిని ఆదేశించవచ్చును.

అక్కౌంట్ల సమర్పణకు ఉత్తర్వు చేయు అధికారము, ప్రవేశించి, తనిఖీ చేయుటకు అధికారములు.

13. (1) ఎవరేని లైసెన్సు ఇచ్చు ప్రాధికారి లేదా అపీలు ప్రాధికారి, ఈ చట్టపు ప్రయోజనముల నిమత్తము నోటీసు ద్వారా ఎవరేని వడ్డీ వ్యాపారిని,-

(ఎ) ఏవేని అక్కౌంట్లు, రిజిస్టర్లు, రికార్డులు లేదా ఇతర దస్తావేజులను తమకు సమర్పించవలసినదని లేదా సమర్పింపజేయవలసిందని; లేదా

(బి) తన వ్యాపారమునకు సంబంధించిన ఏదేని ఇతర సమాచారమును అట్టి నోటీసులో నిర్దిష్టపరచినట్టి సమయములోపల తమకు సమకూర్చవలసినదని లేదా సమకూరునట్లు చేయవలసినదని కోరవచ్చును, మరియు అట్టి వడ్డీ వ్యాపారి అట్టి అభ్యర్థనను మన్నించవలెను.

(2) లైసెన్సు ఇచ్చు ప్రాధికారి, ఏవేని సబబైన వేళలలో, పోలీసు అధికారుల లేదా ఇతర అధికారుల సహాయముతోగాని, సహాయము లేకుండాగాని, వడ్డీ వ్యాపారి యొక్క ఏదేని వ్యాపార స్థలము లేదా కార్యాలయములో ప్రవేశించి, అందుగల ఏదేని నగదు, అక్కౌంట్లు, రిజిస్టర్లు, రికార్డులు, బీరువాలు, నేలమాళిగలు లేదా అట్టి ఆవరణలలో గల ఇతర దస్తావేజులను తనిఖీ చేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదములో పేర్కొనిన ఎవరేని అధికారికి వడ్డీ వ్యాపారి ఈ చట్టపు ఏవేని నిబంధనలు లేదా దానిక్రింద చేసిన నియమములలో వేటినైనను ఉల్లంఘించినాడని విశ్వసించుటకు కారణమున్నచో, ఆయన అట్టి కారణములను వ్రాతమూలకముగా నమోదు చేసి, ఆ వడ్డీ వ్యాపారి, వ్యాపారము చేయు స్థలమును గాని అతనికి చెందిన మరియు అతను తన వ్యాపారమునకు సంబంధించి ఏవేని అక్కౌంట్లు, రిజిస్టర్లు, ఇతర రికార్డులు లేదా దస్తావేజులు ఉంచిన లేదా ఉంచినట్లు విశ్వసించుటకు తగిన కారణమున్న ఏదేని గోదాము, భవనము, ఓడ, వాహనము పెట్టె లేదా పాత్రగల ఏ ఇతర స్థలములోనైనను ప్రవేశించి సోదా చేయవచ్చును:

1974లోని 2వ చట్టము.

(4) ఈ పరిచ్ఛేదము క్రింది అన్ని సోదాలు, సాధ్యమైనంతవరకు, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లోని నిబంధనలననుసరించి జరుగవలెను.

(5) తనిఖీ లేదా సోదాచేయు అధికారి, తాను అవసరమని భావించునట్టి అక్కౌంట్లు, రిజిస్టర్లు, రికార్డులు లేదా ఇతర దస్తావేజులను అభిగ్రహించవచ్చును. మరియు అట్టి అభిగ్రహణ చేసిన పిమ్మట, అట్లు అభిగ్రహించబడిన వాటికి, వడ్డీ వ్యాపారికి రశీదును ఈయవలెను.

(6) వాటిని అభిగ్రహించిన అధికారి, ఉప-పరిచ్ఛేదము (5) క్రింద అభిగ్రహించిన అక్కౌంట్లు, రిజిస్టర్లు, రికార్డులు లేదా ఇతర దస్తావేజులను, ఈ చట్టము క్రింద ఏదేని అభియోగమునకు అవసరమైననే తప్ప, తన పైఅధికారి నుండి అనుమతి లేకుండా, జప్తు తేదీ నుండి ముప్పది దినములకు మించి తనవద్ద ఉంచుకొనరాదు.

(7) ఉప-పరిచ్ఛేదములు (3) మరియు (5)ల ద్వారా ఒసగబడిన అధికారములో,-

(ఎ) వడ్డీ వ్యాపారి, ఏవేని అక్కౌంట్లు, రిజిష్టర్లు లేదా రికార్డులు లేదా తాకట్టుపత్రములు ఉంచిన లేదా ఉంచినట్లు సహేతుకముగా అనుమానించుటకు కారణమున్న ఏదేని పెట్టె లేదా పాత్ర, బీరువా, నేలమాళిగ లేదా ఏదేని ఆవరణ తలుపులను పగులగొట్టి తెరచు అధికారము;

అయితే, తలుపులను పగులగొట్టి తెరచు అధికారమును, ఆ ఆవరణ సొంతదారు లేదా దానిని ఆక్రమించియున్న ఎవరేని ఇతర వ్యక్తి, దానిని తెరువవలసిందని కోరిన మీదట కూడా తెరువక పోయినపుడు లేదా తెరచుటకు నిరాకరించినపుడు మాత్రమే వినియోగించవలెను.

(బి) ఈ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లో పేర్కొనిన అధికారి వ్రాతమూలకముగా ఇచ్చిన ప్రాధికారమును వినియోగించి కాని, ఏవేని అక్కౌంట్లు, రిజిష్టర్లు లేదా ఇతర దస్తావేజులను ఉంచిన లేదా ఉంచినట్లు సహేతుకముగ విశ్వసించునట్టి ఏదేని పెట్టె, పాత్ర, గది లేదా భవనమును సీలుచేయు అధికారము మరియు దాని సొంతదారు లేదా వాటిని ఆక్రమించుకొనిన ఎవరేని వ్యక్తి, ఆ ఆవరణను వదిలి వెళ్లుటకు లేదా ఆ పెట్టె, పాత్ర, గది లేదా భవనమును తెరచుటకు నిరాకరించినచో లేదా అతను అందుబాటులో లేనిచో, వాటిని పగులగొట్టి తెరచు అధికారము;

(సి) ఈ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లో పేర్కొనిన ఏదేని స్థలము నుండి బయటకు వెళ్లు లేదా దాదాపు ప్రవేశించు లేదా అక్కడ ఉండు ఎవరేని వ్యక్తి, తనను తాను ఏవేని అక్కౌంట్లు, రిజిష్టర్లు, రికార్డులు లేదా ఇతర దస్తావేజులను మరుగుపరచుచున్నాడని అనుమానించుటకు కారణమున్నచో, అట్టి వ్యక్తిని సోదాచేయు అధికారము--

చేరియుండును.

14. (1) లైసెన్సు ఇచ్చు ప్రాధికారి లేదా అపీలు ప్రాధికారి, ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము, ఈ క్రింది విషయములకు సంబంధించి సివిలు ప్రక్రియా స్మృతి, 1908 ద్వారా సివిలు న్యాయస్థానమునకు ఒసగబడినట్టి అన్ని అధికారములను కలిగియుందురు, అవేవనగా:- సాక్షులను సమను చేయుటకు మరియు దస్తావేజులు సమర్పించునట్లు చేయుటకు అధికారము. 1908లోని 5వ చట్టము.

(ఎ) ఎవరేని వ్యక్తిని సమనుచేసి, హాజరగునట్లు చేయుటకు మరియు ప్రమాణము లేదా ప్రతిజ్ఞాపనముపై అతనిని పరీక్షించుటకు;

(బి) ఏవేని దస్తావేజులను తప్పనిసరిగా సమర్పించునట్లు వత్తిడి చేయుటకు;

(సి) వ్రాతమూలముగా నమోదు చేయదగు కారణములపై, సమర్పించిన ఏవేని దస్తావేజులను, అక్కౌంట్లను లేదా ఇతర రికార్డులను భద్రపరచుటకు; మరియు

(డి) విహితపరచబడునట్టి ఏదేని ఇతర విషయము;

(2) వడ్డీ వ్యాపారికి చెందిన దస్తావేజులను, అక్కౌంట్లను లేదా రిజిస్టర్లను భద్రపరచు అధికారి, వాటిని సమర్పించిన వ్యక్తికి, రశీదును ఈయవలెను.

**పోలీసు అధికారుల యొక్క సహాయమును తీసుకొనుట.**

15. 13వ పరిచ్ఛేదము క్రింద తనిఖీ చేయుటకు లేదా సోదా చేయుటకు ప్రాధికార మీయబడిన ఎవరేని అధికారి, తనిఖీ చేయవలసిన లేదా సోదా జరుపవలసిన స్థలముపై అధికారిత గల పోలీసు స్టేషనుకు ఇన్-ఛార్జిగా ఉన్న అధికారి యొక్క సహాయమును కోరవచ్చును. అందుమీదట, అట్టి పోలీసు స్టేషను అధికారి, అట్టి తనిఖీ లేదా సోదా నిర్వహించుటకు అవసరమైన సహాయమంతటిని సదరు తనిఖీ అధికారికి సమకూర్చవలెను.

**బాండు మొదలైన వాటిలో పైకపు మొత్తమును తప్పుగా నమోదు చేయుట అపరాధమగుట.**

16. (1) వాస్తవ అప్పు మొత్తమును తెలియజేయని, లేక అట్టి మొత్తమును తప్పుడుదిగా చూపిన ప్రామిసరీ నోటు, రశీదు, బాండు లేక వ్రాసి ఇచ్చిన తరువాత నింపుటకు వీలుగా ఖాళీలతో కూడి ఉన్నట్టి ఇతర వ్రాత పత్రమును ఏ వడ్డీ వ్యాపారియు లేక గుర్తింపు పొందిన ఋణదాతయు తీసుకొనరాదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలను ఉల్లంఘించిన వారెవరైనను దోషస్థాపన జరిగిన మీదట ఇరవై వేల రూపాయల వరకు ఉండగల జరిమానాతోను లేక మూడు సంవత్సరముల వరకు ఉండగల కాలావధికి కారావాసముతోను లేక రెండింటితోను శిక్షింపబడదగియుందురు.

**సలామి, బత్తా, మరియు ధర్మాడ మొదలైన వాటి కొరకు పెనాల్టీ.**

17. ఎవరేని ఋణదాత లేక గుర్తింపు పొందిన ఋణదాత లేక అతని ఏజెంటు అప్పును ఇచ్చునపుడు అట్టి అప్పు యొక్క అసలు మొత్తము నుండి ఏదేని సలామి, బత్తా, ధర్మాడను మినహాయించుకొనినచో లేక ఏ పేరుతో పిలుపబడునట్టిదైనను అదేవిధమైన స్వభావముగల ఇతర మొత్తమును రాబట్టుకొనినచో, అతడు ఇరవై వేల రూపాయల వరకు ఉండగల జరిమానాతో శిక్షింపబడదగి యుండును.

18. (1) ఎవరేని వడ్డీ వ్యాపారి, తన అక్కౌంట్లు లేదా రిజిస్టర్లు లేదా అప్పుకు సంబంధించిన ఇతర దస్తావేజులలో చూపిన దానికంటే తక్కువ మొత్తమును వాస్తవముగా అప్పు ఇచ్చిన యెడల, లేదా అక్కౌంట్లు, రిజిస్టర్లు, లేదా దస్తావేజులలో చూపిన లేదా ఈ చట్టము క్రింద అనుమతించబడిన రేటు కంటే ఎక్కువ రేటులో వడ్డీని లేదా ఏవేని ఇతర ఛార్జీలు స్వీకరించిన యెడల, మూడు సంవత్సరముల దాకా ఉండగల కారావాసముతోను మరియు యబ్లైవేల రూపాయలదాకా ఉండగల జరిమానాతోను శిక్షింపబడదగి యుందురు.

వడ్డీ వ్యాపారి, అక్కౌంట్లలో నిర్దిష్టపరచబడిన దానికంటే తక్కువ మొత్తమును ఇచ్చుట లేదా అధిక వడ్డీని వసూలుచేయుట జరిగినపుడు అది శిక్షార్హమగుట.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింది అపరాధమునకు వడ్డీ వ్యాపారి దోషస్థాపితుడైన యెడల, అట్టి అపరాధమునకు లోగడ దోషస్థాపితుడై యుండిన తరువాత, అతనిని దోషస్థాపితునిగా చేయు న్యాయస్థానము వడ్డీ వ్యాపారిగా అతని లైసెన్సు రద్దుకై ఉత్తర్వు చేయవచ్చును.

19. (1) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4)లో ఏమి ఉన్నప్పటికిని లైసెన్సు ఇచ్చు ప్రాధికారి, ఎప్పుడైనను, వడ్డీ వ్యాపారికి ఆస్తులకు మించి దాయిత్వములు గలవని అభిప్రాయపడినట్లయితే, అట్టి ప్రాధికారి, ఎప్పుడైనను అదనపు సెక్యూరిటీనీయవలసిందిగా ఆ వడ్డీ వ్యాపారిని కోరవచ్చును:

అదనపు సెక్యూరిటీని కోరుటకు అధికారము.

అయితే, ఆస్తులకు మించి దాయిత్వములు ఎక్కువగా ఉన్నవని నిర్ణయించునపుడు, ఈ చట్టము యొక్క 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4) క్రింద వడ్డీ వ్యాపారి ఇచ్చిన సెక్యూరిటీని, అతని ఆస్తులుగా పరిగణించవలెను:

అంతేకాకుండా, వడ్డీ వ్యాపారి, ఏ రూపములోనైనను ఉన్న సెక్యూరిటీపై అప్పు ఇచ్చిన సందర్భములో, లైసెన్సు ఇచ్చు ప్రాధికారి, ఎక్కువగా ఉన్న సెక్యూరిటీ లేదా సెక్యూరిటీలను అవి తగినంతగా ఉన్నవా లేవా అవి తిరిగి విలువకట్టుటకు లేదా నిర్ధారించుటకు, లేదా ఏవేని సంపత్తులకు మించి ఎక్కువగా ఉన్న దాయిత్వములను నిర్ధారించు నిమిత్తము ఆ సంపత్తులను తిరిగి విలువకట్టుటకు అధికారము కలిగియుండును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద వడ్డీ వ్యాపారి ఇచ్చిన అదనపు సెక్యూరిటీ ఆస్తులకు మించి ఉన్నట్టి దాయిత్వముల మొత్తమునకు సమానమైనదిగా ఉండవలెను.

(3) ఈ పరిచ్ఛేదములో పేర్కొనిన అదనపు సెక్యూరిటీ ఈ క్రింద పేర్కొనిన ఏవేని రూపములలో ఈయవలసి ఉండును, అవేవనగా:-

(ఎ) ప్రభుత్వ ట్రెజరీలో డిపాజిటు చేయుట ద్వారా; లేదా

(బి) జాతీయ పొదుపు సర్టిఫికేట్లతోసహా ప్రభుత్వ సెక్యూరిటీ ప్రాధికారి వద్ద డిపాజిటు చేయుట ద్వారా; లేదా

(సి) పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు లేదా షెడ్యూల్డు బ్యాంకు లేదా సహకార బ్యాంకులో డిపాజిటు చేసి, వాటి పాసు పుస్తకములను అట్టి ప్రాధికారి వద్ద కుదువ పెట్టుట ద్వారా; లేదా

(డి) ఈ విషయములో లైసెన్సు ఇచ్చు ప్రాధికారి, ఆమోదించిన బ్యాంకు, ప్రభుత్వము కోరిన మీదట, అదనపు సెక్యూరిటీ మొత్తమును చెల్లించుటకు అంగీకరిస్తూ ఇచ్చిన గ్యారెంటీ ద్వారా; లేదా

(ఇ) అట్టి అదనపు సెక్యూరిటీ మొత్తమునకై లెసెన్సు ఇచ్చు ప్రాధికారి అంగీకరించు పూచీదార్ల నుండి, పూచీకత్తులను ఇవ్వడం ద్వారా;

(4) వడ్డీ వ్యాపారి ఆస్తులకు మించి దాయిత్వములు ఉన్నవని లైసెన్సు ఇచ్చు ప్రాధికారి అభిప్రాయబడినంత కాలముపాటు, వడ్డీ వ్యాపారి ఇచ్చిన అదనపు సెక్యూరిటీని నిలిపి ఉంచుకొనవలెను.

(5) ఉప-పరిచ్ఛేదము (4) క్రింద నిలిపి ఉంచుకొనిన అదనపు సెక్యూరిటీని, వడ్డీ వ్యాపారి తన వ్యాపారమును పరిసమాపన చేయునపుడుగాని లేదా సందర్భానుసారము అతని లైసెన్సు రద్దు చేయబడినపుడుగాని ఆ వడ్డీ వ్యాపారమునకు సంబంధించి అతను చెల్లించవలసియుండు దాయిత్వములను చెల్లింపు చేయుటకై వినియోగించవలెను.

(6) ఈ పరిచ్ఛేదము క్రింద అదనపు సెక్యూరిటీని కోరియుండి, అతను అట్లు కోరినప్పటి నుండి ముప్పది దినముల లోపల అట్టి సెక్యూరిటీ సమర్పించకుండా వ్యాపారమును చేయు ఎవరేని వడ్డీ వ్యాపారి, ఆరు మాసముల దాకా ఉండగల కారావాసముతోను లేదా ఐదువేల రూపాయల దాకా ఉండగల జరిమానాతోను లేదా రెండింటితోను శిక్షింపబడవలెను.

అపరాధముల సంజ్ఞేయము. 1974లోని 2వ చట్టము.

20. (1) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని దానితో నిమిత్తము లేకుండా, ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ప్రతి అపరాధము సంజ్ఞేయమై ఉండును.

(2) మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు న్యాయస్థానము కంటె తక్కువ స్థాయి న్యాయస్థానమేదియుగాని, ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ఏ అపరాధమునైనను విచారణకు చేపట్టరాదు.

ఋణగ్రహీతని పీడించినందుకు పెనాల్టీ.

21. అప్పును రాబట్టుటకు ఋణగ్రహీతని అతని కుటుంబ సభ్యులను పీడించు లేదా పీడించునట్లు దుష్ప్రేరణ చేయు వారెవరైనను, మూడు సంవత్సరముల దాకా ఉండగల కారావాసముతోను మరియు యాభై వేల రూపాయల దాకా ఉండగల జరిమానాతోను శిక్షింపబడవలెను.

లైసెన్సు మొదలైన వాటిని రద్దు చేయు అధికారము.

22. (1) లైసెన్సు ఇచ్చు ప్రాధికారి, లైసెన్సు అమలులో ఉన్న సమయములో ఎప్పుడైనను,-

(ఎ) లైసెన్సుదారు, ఈ చట్టపు ఏవేని నిబంధనలను లేదా దాని క్రింద చేయబడిన నియమము లేదా లైసెన్సులోని షరతులలో వేటినైనను ఉల్లంఘించినచో; లేదా

(బి) లైసెన్సు ఇచ్చు ప్రాధికారి ఏదేని కారణము వలన 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) క్రింద వడ్డీ వ్యాపారికి లైసెన్సును ఇచ్చుటకు నిరాకరించియుండి, అటు తరువాత లైసెన్సు పొందినట్లు ఆ ప్రాధికారి దృష్టికి తీసుకొని రాబడినచో; లేదా

(సి) లైసెన్సుదారుపై 11వ పరిచ్ఛేదము లేదా 16వ పరిచ్ఛేదము లేదా 19వ పరిచ్ఛేదము క్రింది అపరాధమునకు దోషస్థాపన జరిగియున్నచో; లేదా

(డి) లైసెన్సుదారు, చట్టములో నిబంధించిన ప్రకారము సెక్యూరిటీని లేదా అదనపు సెక్యూరిటీని ఈయకుండానే వ్యాపారము నిర్వహించినయెడల; లేదా

(ఇ) లైసెన్సుదారు తప్పుడు అక్కౌంట్లను నిర్వహించినయెడల-

వ్రాతమూలకమైన ఉత్తర్వు ద్వారా అతని లైసెన్సును రద్దుచేయవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద లైసెన్సును రద్దు చేయుటకు ముందు, లైసెన్సు ఇచ్చు ప్రాధికారి లైసెన్సుదారుకు నోటీసునీయవలెను; అందులో ఏ కారణములపై లైసెన్సును రద్దు చేయుటకు ప్రతిపాదించినారో తెలియజేయుచు, నోటీసులో నిర్దిష్టపరచబడునట్టి గడువు లోపల ప్రతిపాదిత చర్యను ఎందుకు తీసుకొనరాదో సంజాయిషీని తెలియజేయవలసిందిగా కోరవలెను.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద లైసెన్సు ఇచ్చు ప్రాధికారి యొక్క ప్రతి ఉత్తర్వును విహితపరచబడునట్టి రీతిలో లైసెన్సుదారుకు అందజేయవలెను.

రద్దు ఉత్తర్వును ప్రచురించుట.

23. ఈ చట్టము క్రింద లైసెన్సును రద్దు చేసిన ప్రతి ఉత్తర్వును జిల్లా గెజెటులో అధిసూచించవలెను. మరియు దానిని లైసెన్సు ఇచ్చు ప్రాధికారి యొక్క కార్యాలయ నోటీసు బోర్డుపై కూడా అంటించవలెను.

లైసెన్సుఫీజు వాపసు చేయకుండుట.

24. 22వ పరిచ్ఛేదము క్రింద లైసెన్సు రద్దుచేయబడిన వ్యక్తి, అట్టి లైసెన్సు విషయములో చెల్లించిన ఏదేని ఫీజు వాపసుకు లేదా అట్టి రద్దు నిమిత్తము ఏదేని పరిహారమునకు హక్కు కలిగియుండడు.

అపీళ్లు.

25. (1) 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6) లేదా 19వ పరిచ్ఛేదము లేదా 22వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) లేదా ఈ చట్టపు ఏదేని ఇతర నిబంధన క్రింద లైసెన్సు ఇచ్చు ప్రాధికారి యొక్క ఉత్తర్వు వలన వ్యధితుడైన ఎవరేని వ్యక్తి, అట్టి ఉత్తర్వు అందజేయబడిన తేదీ నుండి ముప్పది దినముల లోపల, విహితపరచబడునట్టి రీతిలో, ఆ ప్రాంతముపై అధికారిత గల అపిలేటు ప్రాధికారికి అపీలు చేసుకొనవచ్చును.

(2) అపీలు ప్రాధికారి, పైన తెలిపిన ముప్పది దినముల కాలావధి ముగిసిన తరువాత సమర్పించబడిన అపీలును, సదరు కాలావధిలో అపీలును దాఖలు చేయలేక పోవుటకు అపీలుదారుకు తగినంత కారణము గలదని, రూఢిగా విశ్వసించిన యెడల, స్వీకరించవచ్చును.

(3) అపీలు ప్రాధికారి, అపీలుదారుకు విన్నవించుకొనుటకు అవకాశము ఇచ్చిన పిమ్మట, ఆ అపీలుపై తాము యుక్తమని భావించునట్టి ఉత్తర్వులను చేయవచ్చును.

(4) అపీలు ప్రాధికారి చేసిన ప్రతి ఉత్తర్వును విహిత రీతిలో అపీలుదారుకు మరియు లైసెన్సు ఇచ్చు ప్రాధికారికి అందజేయవలెను.

లైసెన్సు లేకుండానూ లేదా లైసెన్సు షరతులను ఉల్లంఘిస్తూ వ్యాపారమును చేసినందుకు పెనాల్టీ.

26. లైసెన్సు లేకుండానూ లేదా లైసెన్సు షరతులు ఉల్లంఘించుచూ లేదా లైసెన్సు షరతులు, నిబంధనలకు అసంగతముగా ఉండునట్టి ఇతర విధముగా వడ్డీ వ్యాపారము చేయు వారెవరైనను, మూడు సంవత్సరముల దాకా ఉండగల కాలావధికి కారావాసముతోను మరియు యాభైవేల రూపాయల దాకా ఉండగల జరిమానాతోను శిక్షింపబడదగి ఉండును.

పెనాల్టీలు.

27. (1) ఈ చట్టపు ఏదేని నిబంధనలను లేదా దాని క్రింద చేయబడిన ఏవేని నియమములను లేదా మంజూరుచేయబడిన లేదా మంజూరు చేయదగు లైసెన్సు యొక్క ఏవేని షరతులను లేదా నిబంధనలను ఉల్లంఘించు వారెవరైనను లేదా తప్పుడు క్లెయిము చేయు లేదా వాస్తవమని నమ్మదగని వివరణను ఇచ్చువారు, ఈ చట్టములో అట్టి ఉల్లంఘనకు ఏవిధమైన ఇతర పెనాల్టీని నిబంధించనపుడు, మూడు సంవత్సరముల దాకా ఉండగల కారావాసముతో మరియు యాభై వేల రూపాయల దాకాఉండగల జరిమానాతోను శిక్షింపబడదగి ఉండును.

**విశదీకరణ:-** 22వ పరిచ్ఛేదము క్రింద లైసెన్సు రద్దును, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింది ప్రయోజనముల నిమిత్తము పెనాల్టీగా భావించరాదు.

(2) ఈ చట్టపు ఏవేని నిబంధనలను లేదా దాని క్రింద చేయబడిన ఏదేని నియమమును ఉల్లంఘించినందుకు దోషస్థాపితుడైన వ్యక్తికి సంబంధించి అట్టి ఉల్లంఘన ఒక పనిచేయకపోయినపుడు, అపరాధిని దోషస్థాపన చేయు మేజిస్ట్రేటు ఒక నియత దినములోపల ఆ పనిని చేయవలసినదని ఆయనను ఆదేశించవచ్చును. మరియు అపరాధి సదరు దినము లోపల పనిని చేయనపుడు, ఆ దినమున అపరాధి న్యాయస్థానములో హాజరైనను, కాకున్నను ఆయన లైసెన్సును రద్దు చేయుచు ఉత్తర్వు చేయవచ్చును.

28. (1) 8వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన వడ్డీ రేటుకు మించి వడ్డీని లేదా ఈచట్టము క్రింద చేయబడిన నియమములద్వారా విహితపరచబడిన రేటుకు మించి ఏదేని ఇతర ఛార్జీని ఎవరేని వడ్డీ వ్యాపారి స్వీకరించినచో, 18వ పరిచ్ఛేదపు నిబంధనలలో తీసుకొనదగు ఏదేని చర్యకు భంగము వాటిల్లకుండా అట్టి అధిక మొత్తపు వడ్డీని లేదా ఛార్జీలను బాకీదారుకు వాపసు చేయవలసిందని, ఆయన అట్టి వడ్డీ వ్యాపారిని ఆదేశించవచ్చును.

8వ పరిచ్ఛేదము క్రింద విహితపరచబడినట్టి రేటుకు మించి వడ్డీని వసూలు చేసినందుకు పెనాల్టీ.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనిన వాపసును వడ్డీ వ్యాపారి చేయనియెడల, అట్లు వాపసు చేయబడిన మొత్తమును దానిని చెల్లించుటకు బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల ఆస్తులపై మొదటి ప్రభారముగా ఉండి, భూమి శిస్తు బకాయిల వలెనే వసూలు చేయబడదగి యుండవలెను.

29. ఈ చట్టపు ఏవేని నిబంధనలను లేదా దాని క్రింద చేయబడిన ఏదేని నియమమును లేదా మంజూరు చేసిన లేక మంజూరుచేయదగు లైసెన్సు యొక్క షరతులు, నింబధనలను, వడ్డీ వ్యాపారికి తెలిసిగాని లేదా తెలియకుండాగాని అతని యొక్క ఎవరేని ఏజెంటు లేదా ఉద్యోగి ఉల్లంఘించినచో, ఆ ఏజెంటు లేదా ఉద్యోగి దాయిత్వమునకు భంగము వాటిల్లకుండా వడ్డీ వ్యాపారి తానే అట్టి ఉల్లంఘన జరిపినట్లుగా ఈ చట్టము క్రింద నిబంధించబడిన పెనాల్టీ చెల్లించుటకు బాధ్యుడై యుండును.

వడ్డీ వ్యాపారి తన ఏజెంట్లు లేదా ఉద్యోగులు చేసిన పనులకు సదరు వ్యాపారి యొక్క దాయిత్వము.

30. (1) ఈ చట్టము క్రింద లైసెన్సుదారు మరణించినపుడు, అతని శాసనిక వారసునిగా క్లెయిము చేయు ఎవరేని వ్యక్తి, మృతునిపేర ఉన్న లైసెన్సును తనపేరున బదిలీ చేయవలసిందని లైసెన్సు ఇచ్చు ప్రాధికారికి దరఖాస్తు చేసుకొనవచ్చును.

వారసులకు లైసెన్సు బదిలీ

(2) అట్టి ప్రతి దరఖాస్తు, విహితపరచబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి అన్ని వివరములను కలిగి ఉండవలెను.

(3) లైసెన్సు ఇచ్చు ప్రాధికారి, దరఖాస్తుదారు వాస్తవముగా మృతుని శాసనిక వారసుడని మరియు ఈ చట్టము క్రింద లైసెన్సుకు అతను ఇతర విధముగా అర్హుడని రూఢిగా విశ్వసించిన యెడల, విహితప్రరూపములో ఒక రూఢి ప్రకటనను దరఖాస్తుదారు నుండి పొందిన తరువాత, అతని పేరున లైసెన్సును బదిలీచేయవచ్చును.

(4) ఉప-పరిచ్ఛేదము (3) క్రింద బదిలీ చేయబడిన ఏదేని లైసెన్సును, దరఖాస్తు దారునికి మంజూరుచేసినట్లు భావించవలెను. మరియు బదిలీ చేయబడకుండిన అది ఏ కాలావధిపాటు చెల్లుబడి అయి ఉండెడిదో, ఆ కాలావధి పాటు చెల్లుబడి అగును. మరియు తదనుసారముగానే ఈ చట్టపు నిబంధనలు వర్తించవలెను.

అపరాధము మూలమున కాంట్రాక్టులు శాసన మాన్యములేనివి కాకుండుట.

31. ఒక వడ్డీ వ్యాపారి లైసెన్సు లేకుండా వడ్డీ వ్యాపారమును చేసినందుకైన అపరాధముకానట్టియు, ఈ చట్టము క్రింద శిక్షింపదగిన అపరాధమును చేసిన యెడల, తన వడ్డీ వ్యాపారమునకు సంబంధించి తాను చేసికొనిన ఏదేని కాంట్రాక్టు, ఆ అపరాధము మూలముగా మాత్రమే చెల్లకుండా ఉండదు. మరియు ఆ అపరాధము మూలముగా హక్కును, వడ్డీని మరియు అందుకు సంబంధించి చెల్లించవలసిన ఏవేని ఇతర ప్రభారములు ఉన్నచో వాటిని కోల్పోరాదు.

ప్రభుత్వముచే పునరీక్షణ అధికారము.

32. (1) ప్రభుత్వము దరఖాస్తుపై లైసెన్సు ఇచ్చు ప్రాధికారి లేదా అపీలు ప్రాధికారి జారీచేసిన ఏదేని ఉత్తర్వు యొక్క శాసనబద్ధత, క్రమబద్ధత లేదా యదార్థత విషయములో తాము రూఢిగా అభిప్రాయపడు నిమిత్తము దాని రికార్డును తెప్పించుకొని పరీక్షించవచ్చును మరియు ఏ సందర్భములోనైనను అట్టి ఉత్తర్వును మార్పు చేయవలెనని, రద్దు చేయవలెనని, విపర్యస్తము చేయవలెనని లేదా పునః పరిశీలన నిమిత్తము దానిని త్రిప్పి పంపవలసినదని తమకు తోచినట్లయితే, తదనుసారముగా ఉత్తర్వులు జారీచేయవచ్చును:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద ఏ వ్యక్తినైనను ప్రతికూలముగా వర్తించు ఉత్తర్వు దేనిని గాని, ఆకర్ణించుటకు అతనికి అవకాశము ఇచ్చిననే తప్ప, చేయరాదు.

(2) అట్టి పునరీక్షణ కోరబడిన దానిపై ఆయన పైకమును చెల్లించిననే తప్ప ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏ లైసెన్సుదారు దరఖాస్తు చేయరాదు.

(3) ఏ లైసెన్సుదారుగాని, ఈ చట్టము క్రింద లభించే అపీలు పరిష్కార పద్ధతులన్నీ ముగిసిననే తప్ప, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు చేయరాదు.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద పునరీక్షణ కొరకైన ఏ దరఖాస్తునుగాని, అట్టి ఉత్తర్వు తేదీ నుండి తొంబది దినముల కాలావధి ముగిసిన మీదట చేయరాదు.

న్యాయస్థానము యొక్క అధికారము.

33. ఈ చట్టములో ఇతర విధముగా అభివ్యక్త నిబంధనలువున్ననే తప్ప, ఈ చట్టము క్రింద లేదా దాని క్రింద చేయబడిన నియమముల క్రింద చేయబడిన ఏదేని ఉత్తర్వును త్రోసిపుచ్చుటకై లేదా మార్పుచేయుటకై, ఏ న్యాయస్థానములోగాని, ఎట్టి దావా లేదా ఇతర ప్రొసీడింగులను ప్రారంభించరాదు.

అపరాధముల రాజీ.

34. లైసెన్సు ఇచ్చు ప్రాధికారి లేక ఈ విషయములో ప్రభుత్వముచే ప్రాధికార మొసగబడిన ఎవరేని ఇతర అధికారి లేక ప్రాధికారి, ఈ చట్టము క్రింద అపరాధము చేసిన లేక అపరాధము చేసినట్లుగా సందేహించుటకు సహేతుకమైన కారణమున్న వ్యక్తి నుండి అట్టి అపరాధము కొరకై రాజీ చేసుకొనుటకు ,-

(ఎ) అపరాధము మొదటిసారి చేసినదైనచో, ఈ చట్టము క్రింద జరిమానాగా విహితపరచబడిన గరిష్ఠ మొత్తమునకు సమానమైన మొత్తమును; మరియు

(బి) ఇతర కేసులలో, సంబంధిత పరిచ్ఛేదముల క్రింద విహితపరచబడినట్టి మొత్తమునకు రెండింతల మొత్తమును అంగీకరించవచ్చును:

అయితే, న్యాయస్థానము సమక్షమున ప్రొసీడింగు కొరకు పెండింగులో ఉన్న అపరాధమును రాజీ చేసుకొనరాదు.

అక్రమముగా ఆర్జించిన ఆస్తిని ప్రభుత్వమునకు సమపహరణ.

35. ఈ చట్టము క్రింద శిక్షించదగిన ఏదేని అపరాధమునకు ఒక వ్యక్తి దోషస్థాపితుడైనపుడు, న్యాయస్థానము, ఏదేని శిక్ష విధించుటకుతోడు, వ్రాతమూలకమైన ఉత్తర్వు ద్వారా ఆ అపరాధమును చేయుటవలన పొందిన లేదా అక్రమార్జన చేసినట్టి అతని యొక్క ఏదేని స్థిరాస్తి లేదా చరాస్తి లేదా రెండును, ప్రభుత్వమునకు సమపహరణ కావలెననీ, న్యాయస్థానము ప్రఖ్యానించవచ్చును.

ఆస్తుల జప్తు.

36. ఈ చట్టము క్రింద ఏదేని అపరాధమునకు ఎవరేని వ్యక్తి నిందితుడైన యెడల, అతనిని విచారణ చేయు న్యాయస్థానము విచారణ కాలావధిలో, అతనికి చెందిన చర లేక స్థిరాస్తుల లేదా రెండు రకములైన ఆస్తులన్నీ లేదా వాటిలో కొన్నింటిని జప్తు చేయవచ్చును. అట్టి విచారణ దోషస్థాపనతో ముగిసినచో, అట్లు జప్తు చేయబడిన ఆస్తిలో ఈ చట్టపు నిబంధనను ఉల్లంఘించుచూ చేసిన అన్యాయార్జిత ఆస్తిమేరకు సమపహరణ గావించవలెను.

కొన్ని ప్రొసీడింగులపై అడ్డంకి.

37. (1) ప్రభుత్వ పూర్వ మంజూరీ లేకుండా ఈ చట్టము క్రింద చేసిన లేదా చేయబడినట్లు తాత్పర్యతమగు ఏదేని చర్యకు ఎవరేని ప్రభుత్వ అధికారి లేదా ఉద్యోగిపై ఎట్టి దావా, అభియోగము లేదా ఇతర ప్రొసీడింగులు ఉండవు.

(2) ఈ చట్టము లేదా దానిక్రింద చేయబడిన నియమముల ద్వారా సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేనికైనను, ఏ వ్యక్తిపైనను ఎట్టి దావా, అభియోగము లేదా ఇతర శాసనిక ప్రొసీడింగులు ప్రారంభించరాదు.

ప్రత్యేక న్యాయస్థానము యొక్క హోదాను కల్పించుట.

38. (1) ప్రభుత్వము ఉన్నత న్యాయస్థానమును సంప్రదించి, మహిళలను లైంగికపరంగా వేధించుట లేదా అందుకు సంబంధించిన ఋణమును రాబట్టుటకు ఈ చట్టము క్రింద శిక్షింపదగు అపరాధములను విచారణ జరుపుటకు ప్రత్యేక న్యాయస్థానముగా ఏదేని న్యాయస్థానమును అధిసూచన ద్వారా నిర్దేశించవచ్చును.

(2) ప్రభుత్వము ఉన్నత న్యాయస్థానమును సంప్రదించిన మీదట, ప్రత్యేక న్యాయస్థానపు స్థానిక హద్దులను విస్తరింపజేయవచ్చును మరియు అట్టి హద్దులను ఏ సమయమందైనను పెంచుట, తగ్గించుట లేదా మార్పుచేయవచ్చును.

(3) ప్రత్యేక న్యాయస్థానము సమక్షమున దాఖలు చేయబడిన కేసులను ఆరు నెలల కాలావధి లోపల పరిష్కరించవలెను.

మినహాయించుటకు అధికారము.

39. రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా, తాము ఉచితమని భావించునట్టి షరతులకు లోబడి మరియు నిర్దిష్టపరచబడునట్టి కాలావధి పాటు, అట్టి వడ్డీ వ్యాపారులను ఈ చట్టము యొక్క అన్నీ లేదా ఏవేని నిబంధనలనుండి మినహాయించవచ్చును.

నియమములు చేయు అధికారము.

40. (1) ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు మరియు పైన పేర్కొనిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము కలుగకుండాను, అట్టి నియమములు ఈ క్రింది వాటి కొరకు నిబంధించవచ్చును,-

(ఎ) లైసెన్సు ఇచ్చు ప్రాధికారి యొక్క ఉత్తర్వుపై అపీలు చేసుకొనదగు ప్రాధికారము;

(బి) ఈ చట్టము క్రింద లైసెన్సు కొరకైన దరఖాస్తు ఉండవలసిన ప్రరూపము మరియు అందలి వివరములు;

(సి) లైసెన్సు మంజూరుచేయుటకు లోబడి యుండవలసిన షరతులు మరియు నిబంధనలు;

(డి) ఈ చట్టములో నిర్దిష్టపరచబడిన పుస్తకములు, అక్కౌంట్లు మరియు ఇతర దస్తావేజులను, నమోదుచేయు, నిర్వహించు, ఉంచు లేదా ఉపయోగించు ప్రరూపము;

(ఇ) ఈ చట్టము క్రింది కృత్యములను నిర్వర్తించు, విచారణలను జరుపు మరియు అపీళ్లను ఆకర్షించు ప్రాధికారులు అధికారమును వినియోగించు ప్రక్రియ;

(ఎఫ్) వడ్డీ వ్యాపారి ఋణగ్రహీత నుండి డిమాండు చేయు ఛార్జీలు మరియు ఖర్చులు;

(జి) కోరబడదగిన లేదా విహితపరచబడదగు ఏదేని ఇతర విషయము;

(3) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి అధివేశనమునందున్నచో ఆ అధివేశనములోను, అధివేశన ములో లేనిచో అవ్యవహితానంతర అధివేశనములోను దాని సమక్షమున మొత్తము పదు నాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశనములోగాని, రెండు అనుక్రమ అధివేశనములలోగాని చేరి ఉండవచ్చును. అట్లు దానిని ఉంచిన అధివేశనముగాని

దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు లేదా ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో అట్టి ఆ నియమము మార్పు, లేదా రద్దు అధిసూచింపబడిన తేదీ నుండి అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును, లేదా సందర్భానుసారము రద్దు అగును. అయినప్పటికిని, ఏదేని అట్టి మార్పు గాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యత కైనను భంగము కలిగించదు.

41. ఈ చట్టపు నిబంధనలు వ్యవసాయదారుల, బలహీనవర్గముల మరియు అనుసూచిత కులముల, అనుసూచిత జనజాతుల వారి ఋణగ్రస్తులతోసహా ఋణగ్రస్థత యొక్క సహాయము విషయములో, రాష్ట్రములో తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనమునకు అదనముగా ఉండునేగాని, దానిని న్యూనతపరచునవిగా ఉండవు. వ్యవసాయక మరియు ఇతర ఋణగ్రస్థత సహాయమునకు సంబంధించిన శాసనమును, చట్టము భంగపరచకుండుట.

42. ఈ క్రింది అనుశాసనములు ఇందుమూలముగా రద్దు చేయబడినవి, అవేవనగా:- రద్దు మరియు వ్యావృత్తులు

(i) భారత సివిలు సర్వీసు (ఆంధ్రప్రదేశ్) (ఆంధ్రప్రాంత) అప్పుల నిషేధ వినియమములు, 1802; 1802లోని 19వ ఆంధ్రప్రదేశ్ వినియమము.

(ii) ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంత) ఋణగ్రస్తుల సంరక్షణ చట్టము, 1934; 1935లోని 7వ ఆంధ్రప్రదేశ్ చట్టము.

అయితే, ఆంధ్రప్రదేశ్ సాధారణ ఖండముల చట్టము, 1891 యొక్క 8వ పరిచ్ఛేదము సదరు అనుశాసనముల రద్దు విషయములో వర్తించవలెను మరియు సదరు శాసనము రద్దు చేయబడి, ఆంధ్రప్రదేశ్ చట్టము ద్వారా మరల శాసనము చేయబడిన ఎట్లో అట్లే సదరు చట్టపు 18వ పరిచ్ఛేదము వర్తించవలెను. 1891లోని 1వ ఆంధ్రప్రదేశ్ చట్టము.

## ఉద్దేశాలు కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, వడ్డీ వ్యాపారులకు వర్తించే ఏకీకరణ శాసనం ఇప్పటివరకు లేదు. సెలెక్టు కమిటీ సూచనలపై ఆధారపడి 2000వ సంవత్సరంలో, వడ్డీ వ్యాపారుల బిల్లు (శాసనసభ బిల్లు 2000లోని నెం.26)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాసనసభలో ప్రవేశ పెట్టడం జరిగింది. అయితే అది చట్టంగా రూపుదిద్దుకోలేదు.

అయితే దరిమిలా శాసనమండలి ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల బిల్లు (2015లోని శాసనసభ బిల్లు నెం.28) భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పరిశీలన మరియు అనుమతి నిమిత్తం గవర్నరుచే రిజర్వు చేయబడి రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు కేంద్ర ప్రభుత్వమునకు పంపడం జరిగింది.

సదరు బిల్లును పునరీక్షణ మరియు పరిశీలన నిమిత్తం కేంద్ర ప్రభుత్వము తిరిగి పంపడం జరిగింది.

తదనుసారంగా, కొత్తగా శాసనం చేయవలసిన అవసరం కలిగింది.

ఆవిధంగా, ప్రస్తుతమున్న శాసనాలను రద్దుచేయడం ద్వారా, ప్రస్తుత ఆవశ్యకాలను తీర్చుటకై కొత్త శాసనం చేయాలని నిర్ణయించడం జరిగింది.

**ప్రధానాంశాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి:-**

(ఎ) ఈ చట్టము వర్తించు ఏ స్థలములోనైనను ఈ చట్టము క్రింద పొందిన లైసెన్సు లేకుండా లేదా అందలి నిబంధనలను ఉల్లంఘించుచూ ఏ వ్యక్తిగాని వడ్డీ వ్యాపారిగా వ్యాపారమును ప్రారంభించరాదు లేదా చేయరాదు లేదా కొనసాగించరాదు;

(బి) లైసెన్సుదారు రూ.5,000/- నుండి రూ.2.5లక్షల వరకు సెక్యూరిటీ డిపాజిటును చెల్లించవలసి ఉంటుంది;

(సి) దరఖాస్తుదారు మోసంచేసినట్లు, దురుద్దేశం మొదలగునవి కలిగి ఉన్నాడని కనుగొనిన యెడల లైసెన్సును నిరాకరించవచ్చును;

(డి) ప్రతి వడ్డీ వ్యాపారి, తన దుకాణము లేదా వ్యాపార స్థలములో "వడ్డీ వ్యాపారి" మరియు ప్రాంతీయ భాషలో అందుకు సమానమైన పదముతో పాటు తన పేరును ఎల్లప్పుడూ ప్రదర్శించవలెను

(ఇ) ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడునట్టి గరిష్ఠ వడ్డీరేటును వడ్డీ వ్యాపారి వసూలు చేయచ్చును.

(ఎఫ్) రుణముపై రావలసి ఉన్న పైకమును న్యాయస్థానములో డిపాజిటు చేయుటకు ఋణగ్రహీతకు అధికారం వుండును;

వడ్డీ వ్యాపారి, తాను ఇచ్చిన అప్పుకు సంబంధించి రావలసిన డబ్బును లేదా ఇతర ఆస్తిని పూర్తిగా లేదా అందులోని భాగమును స్వీకరించుటకు నిరాకరించినపుడు, అట్టి అప్పును వసూలు చేయు నిమిత్తము దావాను నిర్వహించుటకు అధికారిత గల న్యాయస్థానములో సదరు డబ్బును లేదా ఆస్తిని ఋణగ్రహీత డిపాజిటు చేయవచ్చును మరియు అప్పుకు సంబంధించి పూర్తి తీరుదలను లేదా సందర్భాను సారముగ పాక్షిక తీరుదలను రికార్డు చేయవలసినదని న్యాయస్థానమునకు దరఖాస్తు చేయవచ్చును.

ఏదేని అట్టి దరఖాస్తు చేయబడిన యెడల, న్యాయస్థానము తగురీతిగా పరిశీలన జరిపిన తరువాత అప్పు యొక్క పూర్తి తీరుదల లేదా సందర్భానుసారముగ పాక్షిక తీరుదలను రికార్డు చేయుచు ఉత్తర్వులు జారీ చేయవలెను;

(జి) వడ్డీ వ్యాపారి అకౌంట్ల పుస్తకమును భద్రపరచవలెను మరియు లైసెన్సింగు ప్రాధికారులు తనిఖీ చేయు సమయంలో వాటిని అందుబాటులో ఉంచవలెను;

(హెచ్) వడ్డీ వ్యాపారి అకౌంట్లను సంవత్సరానికి కనీసం ఒక పర్యాయం ఆడిటు చేయించ వలెను;

(ఐ) ప్రవేశించుటకు, తనిఖీ చేయుటకు అధికారమును కల్పించవలెను;

(జె) లైసెన్సింగు ప్రాధికారులు లేదా అప్పిలేటు ప్రాధికారులు సాక్షిని సమనుచేయుటకు మరియు దస్తావేజులను సమర్పించవలసిందిగా కోరుటకు అధికారములను కలిగి ఉండవలెను.

(కె) అకౌంటులో చూపించిన రేటుకాక అధిక వడ్డీరేట్లను, వసూలుచేసినందుకు ఒక సంవత్సరము వరకు మరియు మూడు సంవత్సరముల వరకు విస్తరించగల కాలావధికి కారావాసముతోను, రూ. ఒక లక్ష వరకు ఉండగల జరిమానా తోను శిక్షింపబడవలెను;

(ఎల్) ఈ చట్టము క్రింద చేసిన అపరాధములు విచారించదగిన అపరాధములుగా ఉండుట;

(ఎమ్) మహిళలపై లైంగిక వేధింపుల విషయములోనూ లేదా వాటికి సంబంధించిన అపరాధములపై విచారణ జరుపుటకు ఒక ప్రత్యేక న్యాయస్థానమునకు హోదా కల్పించుట; మరియు

(ఎన్) అపరాధములను రాజీచేసుకొనుట.

ఈ బిల్లు పై లక్ష్యములను సాధించుటకు ఉద్దేశించబడినది.

నిమ్మకాయల చినరాజప్ప,

ఉప-ముఖ్యమంత్రి, హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ.

బిల్లులోని ఖండములు 1(3), 2, 3, 5, 8, 11, 12, 14, 22, 23, 25, 30, 38, 39 మరియు 40 వాటిలో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనలను జారీచేయుటకు లేదా నియమములు చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారము ఇచ్చుచున్నవి.

అట్లు జారీ చేసిన అధిసూచనలు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షము నందు ఉంచవలెను. మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోబడి ఉండును.

కాబట్టి ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణ మైనవి మరియు ప్రధానంగా ప్రక్రియా పరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

నిమ్మకాయల చినరాజప్ప,

ఉప-ముఖ్యమంత్రి, హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళి లోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల బిల్లు, 2017ని రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, గవర్నరు భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి కొరకు ప్రత్యేకించవలెను.

**నిమ్మకాయల చినరాజప్ప,**
**ఉప-ముఖ్యమంత్రి, హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి.**

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati